తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## నీలితోటి కండ్రిగ వద్ద రోడ్డు ప్రమాదం

### ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



సత్యవేడు, ఆగస్టు 8 ప్రభాతవార్త: సత్యవేడు మండలం నీలితోటి కండ్రిగ గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రిజరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం మేరకు ఎన్ఆర్ అగ్రహారం గ్రామానికి చెందిన శేషాద్రి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో శేషాద్రి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. అదే బైక్‌పై ఉన్న ప్రసన్నకుమార్ తీవ్ర గాయాలపాలయ్యాడు. స్థానికులు వెంటనే ఆయనను ప్రాథమిక చికిత్స అనంతరం తిరుపతి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు చికిత్స కొనసాగుతున్నట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ప్రసన్న వెంకటేశ్వరునికి తిరుచ్చి వాహనసేవ



వడమాలపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త: అప్పలాయగుంటలో అభయహస్తంతో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారికి శనివారం ఊంజల్‌సేవ, తిరుచ్చి వాహనసేవ వైభవంగా జరిగింది. వేకువ జామున సుప్రభాతసేవలో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఉభయ దేవేరులతో పాటు స్వామివారి ఉత్సవమూర్తులను ఊయాలలో కొలువుదీర్చి గంటపాటు సిద్విలాసంగా ఊయలలూగుతూ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన స్వామివారు మాడా వీధుల్లో విహరించారు. భక్తులు ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

# సినీ పక్కీలో భారీ చోరీ

**- షో రూముకి కన్నం వేసి, రెండు కోట్లు విలువ చేసే సామగ్రితో ఉడాయింపు**
**- 50 ఆపిల్ ఫోన్లు, మరో 200 ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అపహరణ**




తిరుపతి క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త: తిరుపతి నగరం నడి బొడ్డున సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్ షోరూంలో గోడకు కన్నం వేసి సుమారు రెండు కోట్ల విలువ కలిగిన పరికరాలు చోరీ కావడంతో షో రూమ్ యజమాని శనివారం పోలీసులను ఆశ్రయించాడు. ఈ సందర్భంగా క్రైమ్ సీఐ సత్య నారాయణ సమాచారం మేరకు తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నమయ్య సర్కిల్ సమీపన సోనోవిజన్ షోరూముని యధావిధిగా ఉదయాన్నే తెరిచిన యజమానికి తన దుకాణంలో విలువైన పరికరాలు సుమారు 50 ఆపిల్ ఫోన్లు, మరో రెండు వందల ఇతర ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అపహరించబడిందని తెలుసుకుని వెంటనే పోలీసుల్ని ఆశ్రయించాడు. సమాచారం అందుకున్న క్రైమ్ సీఐ సంఘటన స్థలంలో చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. షోరూం భవనానికి కన్నం వేసి దుండగల లోపలికి ప్రవేశించినట్లు తెలుసుకున్నారు. అనంతరం నేరం సంబంధిత ఆనవాళ్లను సేకరించారు. తర్వాత సిసి టీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. అనంతరం యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పట్టించుకోండి బాబూ !

## తిరుపతి, చిత్తూరు జిల్లాల టిడిపి శ్రేణుల అసంతృప్తి



ప్రభాతవార్త-తిరుపతి: రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో సొంత పార్టీలోని కార్యకర్తలను టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు విస్మరిస్తున్నారంటూ చర్చ నడుస్తోంది. ప్రధానంగా బాబుకు సొంత జిల్లాలైన చిత్తూరు, తిరుపతి జిల్లాలోని కార్యకర్తలు అసంతృప్తి,అసహనం వ్యక్తం చేస్తున్నారు.2024 ఎన్నికల్లో ప్రజలతో మమేకమై రాష్ట్రంలో 2019-24 మధ్యవరకు జరిగిన విధ్వంసాలు, ఇబ్బందులను వివరించడంలో కార్యకర్తలే కీలకంగా మారారనేది కూడా అధినేతకు తెలిసిన సత్యం. 2024 ఎన్నికల్లో ఈ రెండు జిల్లాల నుండి దాదాపు అన్ని స్థానాలు టిడిపి కైవశం చేసుకుంది. దీనివెనుక కార్యకర్తల కష్టం ఉందనేది సిఎం చంద్రబాబు,మంత్రి నారాలోకేశ్ కూడా తెలుసుకున్న వాస్తవాలు. అయితే సిఎం సొంత జిల్లాలో ఎమ్మెల్యేలకు మంత్రి పదవి దక్కలేదు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే తమకు పార్టీలో విలువలేదని బాధపడుతున్నారు. అదే సమయంలో ఓట్లేసి గెలిపించిన ఎమ్మెల్యేలు తమను గుర్తించడం లేదని కార్యకర్తలు వాపోతున్నారు.పదవులలో ఉన్న వారు వర్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. పదవులు లేనివారు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. తిరుపతిలో టిడిపి రెండు వర్గాలుగా చీలిపోయింది. డిఎస్సీ 2025 నియామకాలపై వైసిపి వారు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టే ఒక ఎమ్మెల్యే కూడా కనిపించడం లేదు. ఈ నేపద్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించవలసి వస్తుందని అంటున్నారు.

అభివృద్ధికి ఓటు పడుతుంది అనుకుంటే పొరపాటని ఓట్లు పడేది మానవ సంబంధాలకు మాత్రమే అంటూ మాజీ సిఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇటీవల నర్మగర్భంగా చెప్పిన అనుభవపూర్వక మాటలను టిడిపి కార్యకర్తలు వైరల్ చేస్తున్నారు. చంద్రబాబు అభివృద్ధి భజన చేస్తూ కార్యకర్తలను, పార్టీ నిర్మాణాన్ని విస్మరిస్తూ 2029 ఎన్నికల్లో గతం రిపీట్ అవుతుందని అంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ అభివృద్ధి అంటూ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలను విస్మరించడం వల్ల 2004 నుంచి పదేళ్ల పాటు ప్రతి పక్షంలో కూర్చోవలసి వచ్చిందని గుర్తు చేస్తున్నారు. 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి అయిన తరువాత అమరావతి, అభివృద్ధి అంటూ కార్యకర్తలను పట్టించుకోక పోవడం వల్ల 2019లో ఓటమి చవిచూడవలసి వచ్చిందంటున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి అవుతున్నా కష్టపడిన కార్యకర్తలకు దిక్కులేదని పలువురు వాపోతున్నారు. ఇక నైనా సిఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంతో బాటు సొంత పార్టీలో కార్యకర్తల బాగోగులు చూడాలని కోరుతున్నారు.

### ఊట్లవారిపల్లిలో వైభవంగా ముగిసిన

# ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు



పాకాల, ఆగస్టు 8, ప్రభాతవార్త

తిరుపతి జిల్లా పాకాల మండలం ఊట్లవారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి 78వ ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు శ్రావణ మాస శనివారం అత్యంత అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆలయ అర్చకులు, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ధార్మిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. చివరి రోజు ఉదయం నుంచి యాగపూజ, పూర్ణాహుతి, కలశాభిషేకం, తోటోత్సవం కార్యక్రమాలను వేదోక్తంగా పూర్తి చేశారు. సాయంత్రం కంకణ విసర్జన, ధ్వజావరోహణము మరియు స్వామివారి పాన్పుసేవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో బ్రహ్మోత్సవాలు పూర్తయ్యాయి. ఈ వేడుకలకు స్వర్గీయ వెలకటూరి గుర్రప్ప నాయుడు కుమారుడు వి. రామచంద్రనాయుడు సతీమణి యశోదమ్మ, ఆలయ మాజీ చైర్మన్ స్వర్గీయ శ్రీరామనేని కృష్ణమ నాయుడు సతీమణి మునెమ్మ, కుమారులు యస్. మధు మోహన్ చౌదరి, యస్. ప్రసాదరావు (బుజ్జి) ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని, చైర్మన్ సోంపల్లి చంద్రశేఖర్ నాయుడు, ఈఓ యువరాణి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.

### గ్యాస్ అందుబాటులో ఉన్నా

# ధరలు తగ్గించరేం

**- హోటళ్లలో కొనసాగుతున్న ధరల దందా !!**



కుప్పం, ఆగస్టు 8 ప్రభాతవార్త పశ్చిమాసియా దేశంలో ఇరాన్, ఇజ్రాయిల్, అమెరికాల మధ్య మొదలైన యుద్ధం కారణంగా గ్యాస్ సిలిండర్ల కొరత అప్పట్లో ఏర్పడింది. దీంతో గ్యాస్ డిమాండ్ ఉందంటూ ఓ పక్క కట్టెలతో హోటళ్లను నిర్వహిస్తూ హోటళ్లలో ఆహార పదార్థాల ధరలను మాత్రం అమాం తంగా నిర్వాహకులు పెంచేశారు. యుద్ధ సమయంలో సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిలిండర్ల కొరత పెద్దగా రాకుండా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం యుద్ధం ఆగిపోవడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో అటు ఇళ్లకు డొమెస్టిక్, అటు హోటళ్లకు కమర్షియల్ వంటగ్యాస్ సిలిండర్లు అందుబాటులో వచ్చాయి. అయితే హోటళ్ల నిర్వాహకులు మాత్రం ఇంకా పెంచిన ధరల దందా ఆపడం లేదు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న హోటళ్లలో ధరల దోపిడీ కొనసాగుతోంది.దీంతో సామాన్య ప్రజలు ఇదేం దోపిడీరా.. నాయనా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

#### ఏమాత్రం తగ్గని ధరలు

యుద్ధం కారణంగా కమర్షియల్ సిలిండర్లు అందుబాటులో లేని కారణంగా ఉమ్మడి తిరుపతి జిల్లాలో పలుచోట్ల హోటళ్ల నిర్వాహకులు ఆహార పదార్థాల ధరలను పెంచారు. ప్రజలు సైతం ఏమీ అనలేని పరిస్థితి. అదే సమయంలో పలు హోటళ్ల నిర్వాహకులు కమర్షియల్ గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా ఆహార పదార్థాలు వండేందుకు హోటళ్లలో వంటచెరుకు(కట్టెలు) వినియోగించి పాతకాలపు పద్ధతులను ఆశ్రయించేవారు. అయితే పశ్చిమాసియా దేశాల్లో యుద్ధం ముగియడం, యుద్ధ సమయంలో సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఎక్కడా గ్యాస్ సిలిండర్ల సమస్య జటిలం కాకుండా చర్యలు చేపట్టడంతో గ్యాస్ సరఫరా నిరాటంకంగా కొనసాగుతూ వస్తోంది. ఇటీవలే కేంద్రం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరను సైతం తగ్గించింది. ధరలు తగ్గడంతో పాటు సిలిండర్లు సైతం ప్రస్తుతం అందుబాటులో ఉంటున్నాయి. అయితే హోటళ్ల నిర్వాహకులు మాత్రం పశ్చిమాసియా యుద్ధం సమయంలో నిర్ణయించిన ధరలకే ఆహార పదార్థాలను హోటళ్లలో విక్రయిస్తున్నారు. ఉదాహరణకు కుప్పం పట్టణంలో యుద్ధంకు ముందు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్న సమయంలో 20రూ.లకు నాలుగు ఇడ్లీలు విక్రయించేవారు. ప్లెయిన్ దోస రూ 20- 25రూ.లు, పూరీ (2) రూ20లకు లభించేవి. యుద్ధం సమయంలో సిలిండర్లు అందుబాటులో లేని సమయంలో ఒక్కో ఇడ్లీ ధర కొన్ని హోటళ్లలో పది రూపాయలు, మరికొన్ని చోట్ల 20రూ.లకు మూడు ఇడ్లీలు ఇచ్చేవారు. ప్లెయిన్ దోస 30-40రూ.లకు పెంచారు. పూరీ (2) రూ 30లుకు విక్రయించేవారు. ఇక భోజనాలు, బిరియానీలు, ఇతర ఆహార పదార్థాల సంగతి సరేసరి. కుప్పంలోనే ధరలు ఇలా ఉంటే ఇంకా పెద్ద పట్టణాల్లో చెప్పనవసరం లేదు. ప్రస్తుతం సిలిండర్లు అందుబాటులో వచ్చినా హోటళ్లలో మాత్రం ధరలు ఏమాత్రం తగ్గించడం లేదని జనం వాపోతున్నారు. సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించి ఉమ్మడి జిల్లాలో హోటళ్లలో ఆహార పదార్థాల ధరలు తగ్గించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# డిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ వేయాలి

### మాజీ మంత్రి రోజా

పుత్తూరు(నగరి), ఆగస్టు 8 ప్రభాతవార్త :



డిఎస్సీలో జరిగిన అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలని వైసిపికి చెందిన మాజీ మంత్రి ఆర్.కె.రోజా డిమాండ్ చేశారు. డిఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ డిమాండ్ చేస్తూ నగరి పట్టణంలో వైసిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. శనివారం ఈ దీక్షల్లో రోజా పాల్గొని ప్రసంగించారు. అనర్హులకు ఉద్యోగాలు వచ్చేలా తప్పుడు జిఒలు ఇచ్చారని ఆరోపించారు. ఈ జిఒ ద్వారా దొంగదారిలో అనర్హులకు ఇచ్చిన ఉద్యోగాలను రద్దు చేసి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. దీనికి కారణమైన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుద్యోగ యువతకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పుత్తూరు ఎంపిపి మునివేలు, పుత్తూరు మునిసిపాలిటీ మాజీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లు ఎ.హరి, డి.జయప్రకాశ్ (చిట్టి), డి.శంకర్ తదితం నగరి మునిసిపాలిటీ, రూరల్ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిఎస్సీ పేరెత్తే అర్హత వైసిపికి లేదు

### ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్

పుత్తూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త :



డిఎస్సీ పేరెత్తే అర్హత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి లేదని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ తెలిపారు. అధికారంలో వున్న అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేని ఆ పార్టీ నాయకులు ప్రస్తుతం డిఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపించడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డిఎస్సీ నిర్వహించి 16,000 పైగా టీచర్ పోస్టులు భర్తీ చేసిందని తెలిపారు. త్వరలోనే మరో నోటిఫికేషన్ ఇస్తున్నారని తెలిపారు. వేలాది టీచర్ పోస్టుల భర్తీ ద్వారా కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక డిఎస్సీలో అక్రమాలంటూ అర్థం పర్థం లేదని పోరాటాన్ని తలకెత్తుకున్నారని ఎద్దేవా చేశారు. శనివారం మునిసిపాలిటీలోని గేట్‌పుత్తూరులోని ఏడో వార్డులో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమంతో ప్రజలు సంతోషంగా వున్నారన్నారు. వైసిపి పాలనలో ఒక బిడ్డకే పరిమితమైన తల్లికి వందనం పథకం ప్రస్తుతం ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే అంత మందికి ఒకొక్కరికి రూ. 15,000 చొప్పున అందిస్తున్నామని తెలిపారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. చిన్న చిన్న గ్రామాల్లో కూడా అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అనంతరం వార్డులో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్య పరిష్కారానికి అప్పటికపుడే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు డి.ఎన్.ఏలుమలై (అమ్ములు), మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి.ఎస్.గణేష్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒక నాడు ఆలయాదాయాలు పెంచుకోవటానికి ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేసే వారు. నేడు వ్యవస్థ అధ్వాన్నంగా మారి, శివయ్య ఆదాయాలకు గండికొట్టే నిర్ణయాలతో సతమతమౌతుంది. ఇక ఇక్కడ పని చేసే ఉద్యోగులు రాజకీయ దళారుల దబాయింపులతో భయభ్రాంతులౌతున్నారు. అయితే ఇక్కడ జరుగుతున్న**

### దళారులకు రాజమార్గంగా...

# పుస్తక నమోదు!

### శివయ్య ఆదాయాలకు గండికొట్టే ప్రణాళికలతో సతమతం

**నిర్ణయాలు భక్తులకు ఇబ్బంది కల్గుతున్నా, నిర్ణయాలతో శివయ్య ఆదాయాలకు గండికొడుతున్నట్లు గగ్గోలు పెడుతున్నా పట్టించుకునే దిక్కులేదు. కంచుగడప వద్ద ఏర్పాటు చేసిన 'నమోదు పుస్తకం'తో గతంలో వస్తున్న పాతికో, పరకో ఆదాయం కూడా గండిపడింది. ఈ విషయం తెలిసినా పాలకులు, అధికారులు రాజకీయ మౌనముద్రలో వున్నారు.**

శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారులను కట్టడి చేయటానికి అంటూ ఓ రిజిస్టర్ ఏర్పాటు చేసారు. అయితే ఈ పుస్తకం నమోదుకు సంబంధించి కంచుగడప వద్ద ఉన్న మొదట ఎస్‌పిఎఫ్ సిబ్బందికి అప్పగించారు. మరి ఏమైందో ఏమో కానీ ఆ బాధ్యతను ఆలయ సిబ్బందికే అప్పగించారు.ఈ పుస్తకం నమోదు పరిస్థితి ఏమిటంటే పిఆర్ఓ కార్యాలయం నుంచి భక్తుల్ని తీసుకొచ్చే రాజకీయ దళారులు, ఎవరెవరు ఎవర్ని ఎంత మందిని తీసుకెళుతున్నారనే విషయం నమోదు చేయాలి. ఇక గతంలో దక్షిణ గోపురం నుంచే ప్రవేశించే దళారుల పార్టీలు, నేడు రెండవ, మూడవ గేటు వద్దనే భక్తుల వద్ద దర్శన ఒప్పందం కుదుర్చుకుంటూన్నరు. అక్కడ నుంచి దళారులను కంచుగడప నుంచి ప్రవేశింపజేస్తారు. 'పుస్తకం ఏర్పాటు చేయక ముందు' దళారులు పది మందిని తీసుకొస్తే, కనీసం నాలుగైదు టిక్కెట్లు కొనుగోలు చేసే వారు. కానీ పుస్తకం ఏర్పాటు చేసిన తరువాత దళారులు సిబ్బందిని దబాయించటం షరా మామూలుగా మారింది. ఎవరైనా ఉద్యోగి ప్రశ్నిస్తే 'రేయ్ అన్నతో మాట్లాడు' అంటూ ఫోన్ చేతికివ్వటంతో భయభ్రాంతులౌతున్నారు. మరో అడుగు ముందుకేసి మమ్మల్ని పంపవా? బయటకు వస్తావా? చూస్తాం అంటూ హెచ్చరించటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఉద్యోగులు మౌనం వహిస్తున్నారు.

**ఆదాయాలకు గండి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివయ్య ఆదాయాలకు గండిపడుతుంటే పట్టించుకునే దిక్కులేదు.ఈ విషయాలు అధికారులు, పాలకులకు తెలియనిది కాదు. ఎందుకు ఇలా జరుగుతుంది? శ్రీకాళహస్తీశ్వరాలయంలో పుస్తకాన్ని పరిశీలిస్తే ఈ నెల 1వ తేది గమనిస్తే సిఫార్సులతో వచ్చిన వారు పుస్తకంలో నమోదు అయిన మేరకు 784 మంది, వారిని 140 మంది తీసుకువచ్చినట్లు నమోదు. అయితే వీరిలో టిక్కెట్లు కొనుగోలు చేసినవారు కేవలం 135 మంది, మిగిలిన 649 మంది ఉచితంగా ప్రవేశించారు. అలాగే ఈ నెల 4న బుక్‌ను పరిశీలిస్తే, 113 మంది అటెండర్లు, 639మందిని తీసుకొచ్చారు. వారిలో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు కేవలం 127మంది మాత్రమే, మరి వారితో ఇంకెంత మంది వెళ్ళారో ఆ ముక్కంటీశునికే ఎరుక. పవిత్రమైన స్వామి సన్నిధిలో ఈ పుస్తకాల నమోదు ఏమిటి? ఈ ఆంక్షలు ఎందుకు! అనేది ఆలయాధికారులు పట్టించుకోవడంలేదు. అమ్మవారి గుడిలో అనాలోచిత నిర్ణయాలతో భక్తులకు తిప్పలు ఎందుకు? అనే విమర్శలు బాహాటంగా చోటు చేసుకున్నాయి. ఆలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కార్యనిర్వహణధికారి, సూరిన్‌టెండెంట్లు ఇదేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని భక్తులు వాపోతున్నారు. దళారులు తమ ఇష్టారాజ్యంగా తమ వ్యాపారాన్ని సాగించుకుంటున్నపుడు ఇదేమి పర్యవేక్షణ అంటూ పరిశీలకులు పెదవి విప్పుతున్నారు.

# సొంతింటి నిర్మాణం

### స్థిరాస్తుల కొనుగోలుపై ప్రజలకు అవగాహన అవసరం : మంత్రి నారాయణ




తిరుపతి,ఆగస్టు 8ప్రభాతవార్తప్రతినిధి: గృహ నిర్మాణం, స్థలాలు, స్థిరాస్తుల కొనుగోలు, పెట్టుబడుల విషయంలో ప్రజలకు పూర్తి అవగాహన అవసరమని రాష్ట్రమంత్రి పి.నారాయణ పేర్కొన్నారు.తిరుపతిలో శ్రీ కన్వెన్షన్ హాల్‌లో క్రెడాయ్ ఆధ్వర్యంలో చేపట్టిన క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో-2026 రెండవ రోజు శనివారం మధ్యాహ్నం మంత్రి నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇక్కడ వివిధ రియల్ ఎస్టేట్ సంస్థల స్టాళ్లను పరిశీలించి, గృహ నిర్మాణ ప్రాజెక్టులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మౌలిక వసతుల వివరాలను తెలుసుకున్నారు. అన్ని వివరాలను ప్రజలు ఒకే వేదికపై తెలుసుకునే అవకాశం లభిస్తోందని క్రెడాయ్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ తిరుపతి చాప్టర్ చైర్మన్ కె. గోపినాథ్, అధ్యక్షుడు రాంప్రసాద్, కార్యదర్శి రాజేష్‌బాబు ,ఎమ్మెల్యే శ్రీనివాసులు, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి : ఎమ్మెల్సీ భరత్



## - మూడో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష !!

**కుప్పం, ఆగస్టు 8 ప్రభాతవార్త**

డిఎస్సీలో అక్రమాలు జరిగాయని ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలని ఎమెమ్మెల్సీ,కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం వద్ద వైకాపా నేత రిలే నిరాహార దీక్ష మూడోరోజు శనివారం కొనసాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎసీ స్పోర్ట్‌కోటాలో అనర్హులకు ఉద్యోగాలు కేటాయించడం దారుణమన్నారు. తద్వారా అర్హులైన నిరుద్యోగులకు మొండిచేయి మిగిలిందన్నారు. చదువుకున్న యువత ఎందుకు చదువుకుంటున్నామని, ఉద్యోగాలు ఎలా వస్తాయని ఆందోళనలకు లోనవుతున్నారన్నారు. విద్యార్థుల ఆందోళనకు తలొంచి కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారన్నారు. నిరుద్యోగులకు ఇస్తామన్న మూడువేల రూపాయల నిరుద్యోగ భృతిని వెంటనే కూటమి ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు బకాయిలు ఉన్న ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను చెల్లించి ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. అవినీతి ఎక్కడ జరిగినా, ప్రజలకు అన్యాయం జరిగినా వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అక్కడకు వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసిలు కృష్ణమూర్తి, నితిన్‌రెడ్డి, మండల, మున్సిపల్ అధ్యక్షులు హెచ్‌ఎం మురుగేష్, ఎస్‌డి హాఫీజ్, రామకృష్ణ, బాబురెడ్డి, దండపాణి, ప్రచార కార్యదర్శి రమేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి,నాలుగు మండలాల నేతలు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## పాటూరులో ట్రాన్స్‌ఫార్మర్ లీకేజీపై విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

- ఇళ్లలో ఫ్రిడ్జ్‌లు, హీటర్లకు షాక్‌లు
- ప్రమాదం జరిగే వరకు అధికారులు స్పందించరా?



**పూతలపట్టు, ఆగస్టు 8, ప్రభాతవార్త** పూతలపట్టు మండలం పాటూరు గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ నుంచి విద్యుత్ లీకేజీ అవుతోం దని పలుమార్లు కథనాలు వెలువడినా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికీ స్పందించక పోవడంపై గ్రామ స్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్ ఫార్మ ర్ వద్ద ఏర్పడుతున్న విద్యుత్ లీకేజీ ప్రభావంతో ఇళ్లలోని ఫ్రిడ్జ్‌లు, హీటర్లు తదితర విద్యుత్ పరికరాలకు షాక్ లు వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు దీనిపై కథనాలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ లీకేజీ కారణంగా ప్రాణనష్టం లేదా ఆస్తినష్టం జరిగిన తర్వాతే అధికారులు స్పందిస్తారా? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్‌ను పరిశీలించి, లీకేజీకి కారణాలను గుర్తించి ప్రమాదం జరగకముందే సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజల భద్రత విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దీక్షలు విరమింప చేసిన రైల్వేకోడూరు వైకాపా శ్రేణులు



**రైల్వేకోడూరు అర్బన్, జులై 8 ప్రభాతవార్త .**

మెగా డీఎస్సీలో జరిగిన అక్రమాలకు నిరసనగా సిబిఐ ఎంక్వయిరీ వేయాలని, సంబంధిత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షను రైల్వేకోడూరు వైకాపా శ్రేణులు విరమింపచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసనసభ్యులు,నియోజక వర్గ ఇంచార్జి కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా నేడు ఆఖరి రోజు సందర్భముగా ఓబులవారి పల్లి మండల కన్వీనర్ వత్తలూరి సాయి కిషోర్ రెడ్డి , పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్‌ల ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు,విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, జడ్పీటీసీలు రామనాథం, రత్నమ్మ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, రాయల సీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు టంగుటూరి కృష్ణా రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, తురక శ్రీనివాసులు రెడ్డి,పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,ఎస్సీ సెల్ స్టేట్ ప్రధాన కార్యదర్శి లింగం లక్ష్మీకర్, ముస్లిం నాయకులు రఫీ, ముజీబ్, నియోజక వర్గ బూత్ కమిటీ అధ్యక్షులు తిప్పన నాగభూషణం, నియోజక వర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షులు పుచ్చకాయల శివశంకర్,నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు నారాయణమ్మ, జిల్లా బూత్ కమిటీ సెక్రెటరీ దీపక్ రెడ్డి,జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ దమ్ము రఘు, జిల్లా యూత్ సెక్రటరీ గని, ఎంపిటిసి ఆంజనేయులు, రత్తయ్య,వైఎస్ఆర్సిపి నాయకులు, యువకులు, విద్యార్థులు, తదితరులు భారీగా పాల్గొన్నారు.

## నలుగురు జూదరులు అరెస్టు



**తవణంపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

మండలంలోని గాజులపల్లి వంక వద్ద జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను దాడి చేసి పట్టుకుని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి జూదం ఆడుతున్న స్థలం వద్ద దాడి చేసి బంగారుపాళ్యం మండలం తుంబకుప్పంకు చెందిన జె.జితేంద్రర్‌రెడ్డి(50), పూతలపట్టు మండలం వీర్లగుడిపల్లికి చెందిన టి.వినాయక(50), తవనంపల్లి మండలం జి.గొల్లపల్లికి చెందిన ఎం.మహేష్(42), కె.జస్విన్(24)లను అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే గాజులపల్లికి చెందిన మాలిక్, చెర్లోపల్లికి చెందిన నేతాజీ, వినాయక, బంగారుపాళ్యంకు చెందిన భాస్కర్‌లు పరారైనట్లు తెలిపారు. సంఘటనా స్థలంలో రూ.7,100 నగదు, నాలుగు టూ వీలర్‌లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా గణనాధునికి కళానివేదన



**కాణిపాకం, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

సత్యప్రమాణాలకు నెల వైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో శనివారం స్వామివారికి కళానివేదన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ప్రతి నెలా ఆలయంలో దేవాదాయశాఖ ఆదేశాల మేరకు కళానివేదన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈమేరకు స్థానిక ఆస్థాన మండపంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. చితూత్రుకు చెందిన శ్రీవెంకటేశ్వర కళారూపాల సేవాసమితి వారి ఆధ్వర్యంలో జానపద పాటల సంగీత కచ్చేరి, భరతనాట్యం, కోలాటాలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు.కళాకారులు ఆహ్లాదకర వాతావరణంలో ఇచ్చిన ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.ఈసందర్భంగాఆలయఅధికారులుకళాకారులను అభినందించి స్వామివారి జ్ఞాపికలను అందజేశారు.

## నేడు ఎస్‌ఆర్‌పురంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### - కలెక్టర్ సుమిత్‌కుమార్



**చిత్తూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ప్రతి సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంను ఈ వారం ఎస్‌ఆర్ పురం మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో సైతం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఎస్‌ఆర్ పురం ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా అధికారులు అందరు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేయాలన్నారు.

## 10వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు పొడిగింపు

**కుప్పం, ఆగస్టు 8 ప్రభాతవార్త**

పాలిసెట్ స్పాట్ అడ్మిషన్లకు ఈనెల 10వతేది వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు తెలిపారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు అడ్మిషన్లకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. సిఎస్ఇ, ఇసిఇ, ట్రిపుల్ఇ, ఎంఇ, సివిల్ డిప్లమో విభాగాల్లో అడ్మిషన్లు జరుగుతాయన్నారు. అభ్యర్థులు పదవ తరగతి ధృవీకరణ పత్రాలతో పాటు స్టడీ సర్టిఫికెట్లు, టిసి, కులధృవీకరణపత్రాలుతీసుకురావాలనికోరారు.వివరాలకు9542423396నెంబరునుసంప్రదించాలన్నారు.

## పార్టీ కార్యకర్తల సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం

### జోనల్ ఇంచార్జ్ సత్య, టీడీపీ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్‌బాబు



**పెనగలూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలంలో నేడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యలన్నీ వారం రోజుల లోపు పరిష్కారం చేస్తామని టీడీపీ జిల్లా జోనల్ ఇంచార్జ్ సత్య, జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వర యాదవ్ తెలిపారు. శనివారం పెనగలూరు మండలంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశాన్ని టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యకర్తలు, నాయకులు తమ సమస్యలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకువచ్చారు. వర్గాలు లేకుండా సమన్వయంతో పని చేసి పార్టీని ముందుకు తీసుకు వెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసులు, ఎస్సై అరుణ్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు ప్రణాళికల తయారీపై శిక్షణ కార్యక్రమం : ఎంపిడిఒ



**కుప్పం, ఆగస్టు 8 ప్రభాతవార్త**

జడ్పీ సిఇఒ ఆదేశాల మేరకు ఈనెల 10వతేది సోమవారం కుప్పం మండలంలో ఆర్‌జిఎస్‌ఎ కార్యాచరణ ప్రణాళిక, పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల తయారీపై మండల కార్యాలయంలో శిక్షణ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ రాజేం ద్రప్రసాద్ తెలిపారు. మండల స్థాయి అధికారులు, పంచాయతీ ప్రతే ్యకాధికారులు, ఎంపిపి, జడ్పీటిసి, ఎంపిటిసిలు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు, స్వయం సహాయక సంఘాల విఒ లీడర్లు తప్పక హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

## ఉచితకంటి..చక్కెర వ్యాధిశిబిరం విజయవంతం



**కుప్పం, ఆగస్టు 8 ప్రభాతవార్త**

కుప్పం లయన్స్‌క్లబ్, పిఇ ఎస్ ఆస్పత్రి వారిచే శని వారం కుప్పంలో నిర్వహిం చిన ఉచిత కంటి, చక్కెర వ్యాధి శిబిరం విజయవంత మైంది. సుమారు వంద మందికి కంటి, చక్కెర వ్యా ధి పరీక్షలు నిర్వహించారు. వారిలో 21మందిని ఉచిత కంటి శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. శిబిరంకు హాజరైన వారికి లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సలహాదారు మహేష్, అధ్యక్షుడు పిజి సెల్వం, సభ్యులు జయరాంనాయుడు, ఏకాంబరం, కృష్ణమూర్తి, కోఆర్డినేటర్ గంగాధర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**చిట్వేలి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**



నిండు నూరేళ్లు అండగా ఉంటానని ఒకరికొకరు ప్రమాణం చేసుకున్న పరిణయాలు చిన్నపాటి మనస్పర్ధలతో ముగింపు పలుకుతున్నాయి. శుక్రవారం పోలీసులు మృతురాలు తండ్రి పులివెందులకు చెందిన రమేష్ బాబు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలిలా ఉన్నాయి. తన రెండవ కుమార్తె అయిన లోహితకు చిట్వేలికి గ్రామానికి చెందిన వైశ్య నాగకృష్ణతో వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు. అయితే ఆగస్టు 16న తన కుమారుడు నిశ్చితార్థం ఉండడంతో తన కుమార్తెను, పిల్లలను తీసుకుని రావాలని అల్లుడుని గురువారం ఫోన్ ద్వారా కోరినట్లు తెలిపారు. అందుకు అల్లుడు తనకు పని ఉన్నదని మీ కుమార్తె, పిల్లలు వస్తారని తెలిపినట్లు వారన్నారు. ఇంతలో వారిద్దరి మధ్య ఎలాంటి వివాదం జరిగిందో తెలియదు కానీ గురువారం రాత్రి తన కుమార్తె ఇంటిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకున్నట్లు గుర్తించిన అల్లుడు ఆసుపత్రికి తీసుకుపోగా అప్పటికే మరణించినట్లు నిర్ధారణ అయిందన్నారు. అందిన ఫిర్యాదు మేరకు పంచనామా నిర్వహించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. అనాలోచిత చర్యల వల్ల నిండు నూరేళ్ల జీవితాన్ని కోల్పోవడం, పిల్లలను అనాధలుగా మార్చడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

## డీఎస్సీ అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలి




**పుల్లంపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :**

మెగా డీఎస్సీలో జరిగిన అక్రమాలకు నిరసనగా రిలే నిరాహార దీక్ష మూడవ రోజున పుల్లంపేట మండలం వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా రైల్వే కోడూరు గాంధీ విగ్రహం దగ్గర మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా పుల్లంపేట మండల నాయకులు మూరి శంకర్ రెడ్డి, పుల్లంపేట జడ్పిటిసి దార్ల గీతా రామనాథం, అనంతయ్య గారి పల్లె కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీలో జరిగిన అక్రమాలపై వెంటనే సిబిఐ ఎంక్వయిరీ వేయాలని,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు వైఎస్ఆర్సిపి పార్టీ ఆదేశాల మేరకు పుల్లంపేట మండలం నుంచి యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై గజరాజుల గుంపు దాడి

**రామకుప్పం, ఆగస్టు 8ప్రభాతవార్త**



మండలంలోని రామాపురం తాండా గ్రామ సమీపంలో వ్యవసాయ పంటలపై 16 ఏనుగుల గుంపు దాడి చేసింది. శుక్రవారం రాత్రి మురుగేష్ నాయక్‌కు చెందిన రెండెకరా ల్లోని టమోటా, టెంకాయ చెట్లను ధ్వంసం చేశాయి. అలాగే పరిసర ప్రాంతాల్లోని మామిడి, పశుగ్రాసం, వరిపం టతో పాటు వ్యవసాయ పరికరాలను సైతం ఏనుగుల గుంపు ధ్వంసం చేసింది. తమిళనాడునుంచి వచ్చిన ఏను గుల గుంపు సరిహద్దు అటవీ ప్రాంతాల్లో సంచరిస్తూ రైతులు, ప్రజలకు కంటిపై కునుకు లేకుండా చేస్తోంది. చీకటి పడితే రోడ్లపైనే ఏనుగుల గుంపు సంచరించడం గమనా ర్హం. అటవీ అధికారులు స్పందించి ఏనుగుల దారి మళ్లింపుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారానికే ఇంటింటికి తెదేపా

**రామకుప్పం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



గ్రామాల్లో ప్రజా సమ స్యల పరిష్కారంకే ఇంటిం టికీ తెదేపా కార్యక్రమం జరుపుతున్నట్లుటిడిపి మండలమాజీ అధ్యక్షుడు ఆనం దరెడ్డి పేర్కొన్నారు. శని వారం మండలంలోని బందార్లపల్లి పంచాయతీ కృష్ణానగర్ కాలనీ, పంద్యాలమడుగు పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ రవిరెడ్డి, మాజీ సర్పంచ్ పెరుమాళ్, రెస్కో డైరెక్టర్ సతీష్, ఐటిడిపి అధ్యక్షుడు భాస్కర్, నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, హరి, తులసి, రవి, మంజు, సతీష్, అమరేంద్ర పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేయడమే విజయానికి మార్గం

## బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్

**కుప్పం, ఆగస్టు 8 ప్రభాతవార్త**



విద్యార్థులు కష్టపడి పనిచేయడంతోనే విజయానికి మార్గం వేసుకోవచ్చని బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ ఎఐథెరాన్‌ఎంఎల్ 2కె26 జాతీయ స్థాయి సదస్సు విజయవంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ బిసి నాగరాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సిలబస్‌కు అతీతంగా కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. ఆధునిక సాంకేతికలను స్వయంగా అధ్యయనం చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, నిరంతర సాధనతో ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చన్నారు. వైస్‌ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఎఐ, మెషిన్‌లెర్నింగ్ ర ంగాలు వేగంగా అభివృద్ధి చెందుతూ పరిశ్రమలను ప్రభావితం చేస్తున్నాయన్నారు. విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా టెక్నాలజీ, కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్ వంటి అంశాలు అభివృద్ధి చేసుకుంటేనే ప్రపంచస్థాయి ఉద్యోగావకాశాలు అందిపుచ్చుకోవచ్చన్నారు. ముఖ్యఅతిథి గ్లోబల్ ఫిన్‌టెక్ సీనియర్ మేనేజ్‌మెంట్ మంజునాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎఐ, డేటా ఇంజనీరింగ్, ఫిన్‌టెక్, డిజిటల్ పేమెంట్స్ రంగాల్లో ఉన్న అవకాశాలు వివరించారు. కార్యక్రమంలో సెక్రటరీ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కరన్, ఆర్‌అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ కోదండరామయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

8 CTR 3:8 CTR 3.qxd 8/8/2026 11:19 PM Page 1



# రసాభాసగా మారిన టిడిపి సమన్వయ సమావేశం



ముక్కా తీరుపై ప్రాంగణం బయట నిరసన



మీడియాను అడ్డుకుంటున్న పోలీసులు

## ముక్కా తీరుపై తెలుగు తమ్ముళ్ల మండిపాటు
## బాయ్ కాట్ చేసి వెనుదిరిగిన కాకర్ల

**చిట్వేలి,ఆగస్టు 8, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ అధిష్టానం సూచనల మేరకు మండల స్థాయి పరిధిలో పార్టీ పెద్దలతో శనివారం ఆర్ అండ్ బి వసతి గృహం వేదికగా నిర్వహించిన టిడిపి సమన్వయ కమిటీ సమావేశం రసాభాసగా మారింది. ముందస్తు జాగ్రత్తగా రైల్వేకోడూరు సిఐ శ్రీనివాసులు పర్యవేక్షణలో పెనగలూరు, చిట్వేలి మండలాల ఎస్సైలు పెద్ద ఎత్తున తమ సిబ్బందిని మోహరించారు. పార్టీ పెద్దలు అనుమతి లేదని మీడియాను సమావేశానికి పోలీసులు అనుమతించక పోవడం గమనార్హం.పార్టీ జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య,రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి, నియోజకవర్గ అబ్జర్వర్ నాగేశ్వరరావు ఈ సమావేశానికి హాజరయ్యారు. నిర్ణయించిన గడువు కంటే ఆలస్యంగా ప్రారంభమైన ఈ సమావేశంలో ఇన్చార్జి ముక్కా తీరుపై మండల టిడిపి బాధ్యుడు కాకర్ల నాగార్జున అసహనం వ్యక్తం చేశారు. వైసిపి సుదీర్ఘ విజయానికి అడ్డుకట్ట వేస్తూ రైల్వే కోడూరు శాసనసభ్యుని గెలుపులో సీనియర్ నాయకులైన కస్తూరి విశ్వనాథం నాయుడు, బత్యాల చెంగల్ రాయలు, మాచినేని విశ్వేశ్వరరావు, పంతగాని నరసింహ ప్రసాద్, కేకే చౌదరి లకు ఈ సమావేశానికి ఆహ్వానించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గెలుపు తర్వాత వారి అవసరం తీరిందా అంటూ నిలదీశారు. నియోజకవర్గం ఇన్చార్జి ఒక్కరా..? ముగ్గురా..?? అంటూ కాకర్ల వాపోయారు.స్థానిక ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ఏప్రిల్ 16 న ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డిని కలిసి పార్టీ గెలుపు లక్ష్యంగా అందరితో సమన్వయం కమిటీ ఏర్పాటు చేయాలని కోరమన్నారు. కాగా వారి అవసరం నాకు లేదని, ఏదైనా ఉంటే మీరు జోనల్ కోఆర్డినేటర్ను అడగాలని తమకు తెలపడంతో ఈ సమావేశం నుంచి వెనుతిరిగినట్లు కాకర్ల నాగార్జున తెలిపారు. తదుపరి క్లస్టర్ ఇంచార్జి రాజశేఖర్, వెంకటేష్ రాజు, జనరల్ సెక్రెటరీ అనంతయ్య సమావేశాన్ని కొనసాగించగా ఇసుక అక్రమ రవాణా, పార్టీకి సేవ చేసిన వారిని గుర్తించకపోవడం, కొందరికే పెద్ద పీట వేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. మండల అభివృద్ధి కార్యక్రమాలు ముందుగా తమకు తెలపాలని వంటి అంశాలను చర్చించినట్లు తెలిపారు. ఇందుకు ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగినవన్నీ మరిచిపోయి అందరూ కలిసి పార్టీ కోసం, విజయం కోసం పనిచేయాలని సూచించినట్లు క్లస్టర్ ఇంచార్జ్ రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో మండల,గ్రామ స్థాయి క్లస్టర్లు, బూత్ కమిటీ సభ్యులు మరియు టిడిపి

# తిరుపతి డివిజన్

## పలియేటివ్ కేర్ కోర్సుపై యువతుల దృష్టి పెట్టాలి

### రిటైర్ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం: శంకర్

**తిరుపతి రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త**

రిటైర్ ఉద్యోగుల ఆరోగ్య జీవనానికి ప్రాధాన్యం ఇస్తూ, వారి సమస్యల పరిష్కారమే సంఘం ప్రధాన లక్ష్యమని ఏపీ రిటైర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శంకర్ తెలిపారు. తిరుపతి ఎల్ఐసీ రోడ్డులోని ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన నెలవారీ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు.రిటైర్ ఉద్యోగులు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని, పిల్లలపై భారం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తరచూ వైద్య పరీక్షలు, చికిత్సలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ఎం.ఎస్. హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, మందుల పంపిణీకి సహకరించిన డాక్టర్లు శ్రీధర్, సుజన్‌లకు సంఘం జనరల్ సెక్రటరీ వెంకటేశం శెట్టి కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల విషయంలో ట్రెజరీ శాఖలు, తిరుపతి, చిత్తూరు జిల్లా కలెక్టర్లు స్పందించి పరిష్కారం చూపడం అభినందనీయమని పేర్కొన్నారు.ఇదిలా ఉంటే, రుయా ఆసుపత్రి రిటైర్ సూపరింటెండెంట్ డా. భారతి మాట్లాడుతూ, ప్రతి ఇంటిలోని యువతులు పాలియేటివ్ కేర్, హోమ్ నర్సింగ్‌పై దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులు లేదా చదువు మానేసిన వారికైనా మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత కోర్సు అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కోర్సు ద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణతో పాటు ఆసుపత్రుల్లో ఉపాధి అవకాశాలు కూడా పొందవచ్చని వివరించారు.ఈ నెల 10న ఉద్యోగ సంఘాలతో ముఖ్యమంత్రి భేటీలో డీఏలు, ఐఆర్, పీఆర్సీ వంటి అంశాలపై నిర్ణయం వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర సమాచార శాఖ రిటైర్ ఉద్యోగుల సంఘం జాయింట్ సెక్రటరీ జయలక్ష్మి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో వెంకటరమణ, మునికృష్ణయ్య, సిద్దయ్య, కృష్ణమూర్తి, పుల్లయ్య, మాజీ టౌన్ ప్లానింగ్ అధికారి బాలాజీ, అవార్డు గ్రహీత విశ్రాంత హెడ్‌మాస్టర్ మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్బో విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక



**రేణిగుంట, ఆగస్టు 8 ప్రభాతవార్త**

రేణిగుంట పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ రెయిన్బో విద్యార్థులు ఏపీ ఇంటర్ జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ ద్వారా రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యారు. ఉభయ చిత్తూరు తిరుపతి జిల్లాలకు రెయిన్బో విద్యార్థులు ప్రాతినిత్యం వహిస్తున్నారని విద్యాసంస్థల అధినేత అత్తా ఉల్లాఖాన్ చెప్పారు. అండర్ 16 బాలికలు లుఫ్తిఫా (షాట్ పుట్) సిద్ధల శరణి (రిలే) షేక్ సమీరా (80 మీటర్ల హార్ట్ లెస్) నందు అత్యంత ప్రతిభ కనబరిచారని తెలిపారు. విద్యార్థులకు నిరంతరం శిక్షణను ఇస్తూ ప్రోత్సహిస్తున్న అథ్లెటిక్స్ కోచ్ గణపతిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు మరెన్నో పతకాలు దక్కించుకుంటారని ధీమా వ్యక్తం చేశారు..

## ఆర్యవైశ్యల్లో చైతన్యం రావాలి



**వడమాలపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో చైతన్యవంతులుగా ఎదగాలని తిరుపతి రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రసాద్ చెప్పారు. శనివారం వడమాలపేటలో నూతనంగా ఎన్నికైన జిల్లా ఆర్యవైశ్య కార్యవర్గ నాయకులను ఘనంగా సన్మానించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసి శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులను ప్రోత్సహిస్తోందని చెప్పారు. వాసవీ కన్యకాపరమేశ్వరి జన్మదినోత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఆర్యవైశ్యుల్లో ప్రతిభ చూపుతున్న వారిని రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ప్రోత్సాహం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలి

– చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**పాకాల, ఆగస్టు 8, ప్రభాతవార్త**

డీఎస్సీ నియామకాల్లో జరిగిన తీవ్ర అక్రమాలపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని, ఈ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్ఛార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు శనివారం పాకాల ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రారంభమైన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి, దీక్షలో ఉన్న నాయకులు, అభ్యర్థులకు పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ ప్రక్రియలో జరిగిన అక్రమాల వల్ల కష్టపడి చదివిన అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు, అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సీపీ తరఫున పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. అనంతరం మండల పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలతో కలిసి ఆయన దీక్షా శిబిరంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బాధితులైన డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో లారీ డ్రైవర్



### కారు, దుకాణంను ఢీకొట్టిన వైనం
### డ్రైవర్, క్లీనర్ పోలీసులకు అప్పగింత

**చంద్రగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

మద్యం మత్తులో లారీని నడిపిన డ్రైవర్ ఓ కారును, దుకాణాన్ని ఢీకొట్టాడు. మండల పరిధిలోని ఎం.కొంగరవారిపల్లి వద్ద పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై కట్టెల లోడుతో తిరుపతి వైపుకు వస్తున్న లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనాన్ని అదుపు చేయలేక రోడ్డు ప్రక్కన గల ఓ చెట్టును ఢీ కొట్టి, ఆపై ఆపివున్న కారు, మూసివున్న దుకాణాన్ని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో మనుషులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రమాద ధాటికి మేల్కొన్న గ్రామస్థులు డ్రైవర్, క్లీనర్ ఇద్దరికీ దేహశుద్ధిచేసి చంద్రగిరి పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ అరుణ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## మహారాజపురంలో ఇంటింటా ప్రచారం



**విజయపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

మండలంలోని మహారాజపురం పంచాయతీలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం రెండేళ్ళపాలనపై అక్కడి ప్రజలను అడగగా సంతృప్తిగా ఉందని చెప్పారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, మాజీ మండల అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం రాజు, స్థానిక నాయకులు లోకేష్‌రాజు, భాస్కర్‌రాజు, వెంకటేశులయాదవ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజగోపాలపురంలో తాగునీటికి కటకట



**సత్యవేడు, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

సత్యవేడు మండలం రాజుగోపాలపురం పంచాయతీలో నీటి కొరత సంవత్సరాల తరబడి కోనేరు నుంచి వర్షాకాలం నుంచి వచ్చే నీరు తప్ప ఎండాకాలం ఊరే నీరు తప్ప మాకు మరో దిక్కు లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. రెండు వాటర్ ట్యాంకులు ఉన్నా ఒకటి శిథిలమై, రెండో తాగునీటి సరఫరా లేకుండా ఉపయోగానికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం ప్రజలకు తాగునీరు అందించే విషయంలో ప్రత్యేక నిధులను విడుదల చేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నటు తెలుస్తుంది. మండలంలోని తాగునీరు కొరతను గుర్తించకుండా ప్రజలు ఇచ్చే వినతి పత్రాలను పట్టించుకోకుండా ప్రభుత్వ అధికారులు తమ అధికారాన్ని దుర్యోగం చేస్తున్నారని తెలిసింది. రాజగోపాలపురం పంచాయతీలో ఉన్న నీటి కొరతపై అధికారులు వెంటనే స్పందించి గ్రామసభ ఏర్పాటు చేసి నీటి కొరతపై తగు చర్యలు చేపట్టి తాగునీటికి మూడు బోర్లు ఏర్పాటు చేయాలని, రాజగోపాలపురం గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## శాస్త్రసోక్తంగా ధర్మరక్షణ యజ్ఞం

**రామచంద్రాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త:**



రాయలచెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో శనివారం శాస్త్రోక్తంగా ధర్మరక్షణ యజ్ఞం ప్రారంభించారు. కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహా స్వామి ఆధ్వర్యంలో పీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి రమ్యానంద భారతి మహా స్వామిని ధర్మపరిరక్షణ యజ్ఞాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. 108 రకాల సుగంధపరిమళ ద్రవ్యాలతో యజ్ఞ హోమం నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రోచ్ఛారణల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో యజ్ఞ హోమం నిర్వహించారు. ఈ యజ్ఞ హోమంలో స్వయంగా భక్తులు పాల్గొనే అవకాశాన్ని కల్పించారు. పీఠంలో వెలసియున్న శ్వేత వారాహిదేవి, శ్రీమరకతశక్తి కాళీమాత అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో పీఠం కార్యనిర్వహక కార్యదర్శి చంద్రశేఖర్, పరిపాలనా అధికారి శ్రీకాంత్, కార్యనిర్వహణాధికారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పిఓసిఎల్ కంపెనీలో గంజాయిపై అవగాహన

సీఐ మంజునాథ్ రెడ్డి




**రేణిగుంట ఆగస్టు 8 ప్రభాతవార్త**

రేణిగుంట మండలం గాజులమండ్యం పారిశ్రామిక వాడలోని పి ఓ సి ఎల్ కంపెనీ నందు రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సూచనలతో రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు పరివేక్షణలో రూరల్ సీఐ మంజునాథరెడ్డి, గాజులమండ్యం ఎస్సై హరీష తమ సిబ్బందితో శనివారం ఈగల్ టీం సీఐ ప్రసాద్ టీం పర్యవేక్షణలో అవగాహన సదస్సు నిర్వహించారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులందరికీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మంజునాథరెడ్డి మాట్లాడుతూ గంజాయి రహిత సమాజంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దటమే ప్రభుత్వ ప్రధాన లక్షమన్నారు. అందువల్లే గంజాయి అక్రమ రవాణా పై రాష్ట్రవ్యాప్తంగా పోలీసు శాఖ గట్టి నిఘా పెట్టిందన్నారు. గంజాయి పండించినా, అమ్మినా, సరఫరా చేసినా, సేవించినా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలంతా రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు..

## మహాభారత హరికథ గానం



**పుత్తూరురూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజు స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శనివారం మధ్యాహ్నం ఆలయ ఆవరణలో హరికథ గానం కార్యక్రమం. భాగవతారని ఎస్.భారతి హరికథ గానం భక్తులను ఆకట్టుకుంటుంది. ఈ కార్యక్రమంలో ఆలయకోవిల్ కార్ సాల్వాకం కిష్టప్ప మొదలియార్, తదితరులు పాల్గొన్నారు.

## తిరుచ్చి వాహనంపై "దేవేరులతో శ్రీకృష్ణుడు"

**చంద్రగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**



శ్రీనివాస మంగా పురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆల యంలో శనివారం రోహిణి నక్షత్రాన్ని పుర స్క రించుకుని తన దేవేరులతో శ్రీకృష్ణుడు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఆలయ అర్చకులు రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ కృష్ణుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణలతో తీర్చిదిద్ది బంగారు తిరుచ్చిపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామి వారు తిరుమాడ వీధులలో విహరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపీనాద్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ఆనుంబట్టు ధనశేఖర్, అర్చకులు నారాయణం శేషాచార్యులు,ఘనపాటి తిరువేంగడం, జమేధార్ లోకనాధం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేణిగుంట పట్టణంలోకి పాకిన మద్యం నిరసనలు




**రేణిగుంట ఆగస్టు 8 ప్రభాతవార్త**

మద్యం షాపులు తొలగించాలంటూ రేణిగుంట పట్టణంలోని రెండు మద్యం షాపుల వద్ద ప్రారంభమైన నిరసన జ్వాలలు చిన్నగా రేణిగుంట పట్టణంలోకి పాకుతూ శనివారం పాంచాలి నగర్లో పట్టణ నడిబొడ్డులో మద్యం షాపులు వద్దని నిరసిస్తూ వీధి నిరసన కార్యక్రమంలో భాగంగా ఆందోళన ఉధృతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఐద్వా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ మాట్లాడుతూ మద్యం షాపుల యజమానుల ధనార్జన కోసం ప్రజలకు మహిళలకు అధికారులు రక్షణ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు షాపులు ఊరికి దూరంగా పంపడం వల్ల అధికారులకు వచ్చిన నష్టం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలది రాజ్యమని అయితే అధికారులు ప్రజలకు మేలు చేయకుండా మద్యం షాపుల యజమానులపై ప్రేమ చూపటం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యార్థులు చేసిన నిరసన ప్రదర్శనల వల్ల కేంద్ర మంత్రి ని కేంద్ర ప్రభుత్వం రాజీనామా చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్య విధానాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. నిరసన తెలిపిన వారిలో 5వ జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి, గిరిజన సంఘం నాయకులు మునిస్వామి, జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరమణ, సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ హరినాథ్ స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన పోలీసులు



**వడమాలపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం వడమాలపేట పోలీసులు మొక్కలు నాటారు. వడమాలపేట ఎస్ఐ హరీష్ ఆధ్వర్యంలో పోలీసులు, విద్యార్థులు కలసి పాఠశాల ఆవరణలోను, వడమాల చెరువు కట్ట కింద వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని అవుడే ఆక్సిజన్ సంవృద్ధిగా లభించి ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారని తెలిపారు. హెడ్ కానిస్టేబుళ్లు, డి.వి.రమణ యాదవ్, రమణరాజు, జగదీష్, వేమారెడ్డి, ఉపాధ్యాయుడు మునికుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి గెలుపుకు కృషి చేయాలి




**తిరుపతి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

తిరుపతి నియోజకవర్గ వెస్ట్ మండల సంస్థాగత సమావేశం మండల అధ్యక్షుడు శ్రీధర్ శెట్టి అధ్యక్షతన జరిగినది. బిజెపి నాయకుడు పోనగంటి భాస్కర్ మాట్లాడుతూ రాబోవు తిరుపతి కార్పొరేషన్ ఎన్నికల్లో యన్.డి. ఎ. ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త తన భూత్ పరిదిలో యన్ డి ఎ ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలియ చేసి ప్రజలను చైతన్యవంతును చేసి బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్ల కుప్పం శేఖర్, వర ప్రసాద్, సుబ్బు యాదవ్, జనార్ధన్ రెడ్డి,నాథముని,హరి, ఆకుల ప్రసాద్,బిఎల్ఎ 2 లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మ మహిళామండలి ద్వారా నూతన బోరు ఏర్పాటు

**రేణిగుంట ఆగస్టు 8 ప్రభాతవార్త**

రేణిగుంట మండలం మామండూరు గ్రామంలో పద్మ మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం మండలి ప్రాజెక్టు మేనేజర్ జూలియన్ రాజు తాగునీటి బోరు వేయించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వ తోడ్పాటుతో మహిళా మండలి సంస్థ ద్వారా చేతి బోర్లు వేయిస్తున్నామన్నారు. ప్రస్తుతం పలు గ్రామాల్లో ఐదు బోర్లు వేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో ఎకో టూరిజం చైర్మన్ టిడిపి సీనియర్ నాయకులు కుమారస్వామి ముదిరాజ్, అమ్ములు రాజు, గీత, శ్యామల, రాజేశ్వరి, దేవిక తదితరులు పాల్గొన్నారు...

## రైతులకు మేలు జాతి నిమ్మ మొక్కల పంపిణీ

**- నిమ్మ చీని పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ ఎం రామయ్య**



వెంకటగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలం పెట్లూరు సమీపంలో ఉన్న నిమ్మ చీని పరిశోధన కేంద్రం నుండి రైతులకు చీడపీడలు ఆశించని మేలు రకాల నిమ్మ మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు పరిశోధనా సంస్థ ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎం రామయ్య తెలిపారు. రైతుల కోసం 30 వేల నిమ్మ మొక్కలను సిద్ధం చేసినట్లు చెప్పారు. పెట్లూరు పులుసు నెమ్మ జాతి మొక్కలను సిద్ధం చేసినట్లు తెలిపారు. గూడూరు డివిజన్లో నిమ్మ తోటలు ఎక్కువగా ఉండడంతో వెంకటగిరిలో నిమ్మ పరిశోధన స్థానం ఏర్పాటు చేసి రైతులకు మేలైన రకాలు అందిస్తున్నారు. పెట్లూరు నిమ్మ పరిశోధన కేంద్రం నుండి రాష్ట్రవ్యాప్తంగా నిమ్మ మొక్కలను వచ్చి రైతులు తీసుకొని వెళుతుంటారు. నిమ్మ తోటల రైతులు మంచి లాభాలు కూడా గడిస్తున్నారు. తక్కువ ధరలకే రైతులకు నిమ్మ మొక్కలు అందిస్తు న్నట్లు శాస్త్రవేత్త రామయ్య తెలిపారు. రైతులు పెట్లూరు పరిశోధన కేంద్రంలో తయారు చేసిన నిమ్మ మొక్కలను ఉపయోగించి మంచి లాభాలు పొందాలని ఆయన సూచించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## సూళ్లూరులో సిమెంట్ రోడ్డు పరిశీలన



సూళ్లూరుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని సూళ్లూరు నాగరాజు పురంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన సిమెంట్ రోడ్డును శనివారం ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్ పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ సూళ్లూ రు ప్రాంతంలో ఎన్నో సంవత్స రాలుగా అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను ప్రస్తుతం అంచలంచలుగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. ఇందులో భాగంగా 28 లక్షల రూపాయలతో ఈ సిమెంట్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం మంజూరైన 200 మీటర్ల సిమెంట్ రోడ్డు పూర్తయిన వెంటనే దీనికి అనుబంధంగా ఉన్న రోడ్డును త్వరలోనే టెండర్లు వేసి పూర్తి చేయడం జరుగుతుందని ఆకుతోట రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేట్ రాజా, మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి



బాలాయపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఎల్ నినో ప్రభావం నుండి రైతులు కాపాడు కోవాలని పెట్లూరు నిమ్మ చీని పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎం రామయ్య. బాలాయపల్లిలోని రాయి సత్యం నాయుడు నిమ్మ తోటలను ఆయన పరిశీలించారు. పెసర, మినుము గుళికలుగా తయారు చేసి, విత్తనాన్ని జీవామృతం కలపాలని తెలిపారు. పది నిమిషాల తర్వాత గల జీవామృతాన్ని కలిపి పది నిమిషాల తర్వాత గల జీవామృతాన్ని విత్తనానికి పట్టించాలని తెలిపారు. కొంతసేపటి తర్వాత బంకమందుతో ప్రేమగా ఉన్న విత్తనాన్ని గోనిపట్ట సహాయంతో కలపాలని తెలిపారు. ఇతర గుళికలుగా పొలంలో చల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎమ్టి పెంచలయ్య, ఐసి ఆర్పిపి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్‌చే శ్రీ చెంగాళమ్మకు సారె సమర్పణ



సూళ్లూరుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళ మాత పరమేశ్వరి దేవికిఆలయంలో జరుగుతున్న ఆషాడ మాస వేడుకల్లో భాగంగా బహుళ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక వాసవి వనిత క్లబ్, ఫ్లోరా అపార్ట్మెంట్ భక్త బృందం చే శనివారం అమ్మణ్ణికి సారెను సమర్పించారు. ఆలయంలోని శ్రీ చెంగాళమ్మ చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయంలోకి వెళ్లి శ్రీ చెంగాలమ్మకు సారెను భక్తి పూర్వకంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్‌కి చెందిన సునీత, పద్మజ, పద్మిని, మీనా, ఫ్లోరా అపార్ట్మెంట్ మహిళా భక్తులు దుర్గ, శోభ, హేమ, రాధా, సుభాషిని, పావని, ప్రవీణ, హారతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌళిక వసతులను తక్షణమే కల్పించాలి



సూళ్లూరుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త: సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మౌళిక వసతుల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఈ వస్తువులను కల్పించాలని డిమాండ్ చేస్తూ స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మార్పు కోసం మార్పు రావాలి అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఇసుక మిట్ట ప్రాంతంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సిహెచ్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇసుక మిట్ట ప్రాంతంలో తక్షణమే డ్రైనేజీలు, రోడ్లు నిర్మించాలని, కోళ్ల మిట్ట ప్రాంతంలో వీధిలైట్లు లేని చోట వేయాలని, పట్టణంలోని పేద ప్రజలకు రెండు సెంట్లు భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఈనెల 14వ తేదీన స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏ ఆనందబాబు, శ్రీనివాసులు, రమణయ్య, చంచమ్మ, బాలయ్య, రవి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

**- వైసిపి నియోజకవర్గ పరిశీలకులు కోడూరు కల్పలత రెడ్డి**



బాలాయపల్లి, ఆగస్టు 8 ప్రభాత వార్త: డీఎస్సీలో జరిగిన అక్రమా లపై సిబిఐ విచారణ జరపాలని, విద్యా శాఖ మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైఎస్ ఆర్సిపి నియోజకవర్గ పరిశీలకులు కోడూరు కల్పలత రెడ్డి తెలిపారు. డీఎస్సీలో జరిగిన అక్రమాలపై మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సూచన మేరకు మండల కేంద్రమైన బాలాయపల్లిలో వైసీపీ నాయకులు రిలే నిరాహార దీక్షలు చేశారు. కేంద్రంలో నీట్ పరీక్ష పేపర్ లీక్ అయినందున కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారని తెలిపారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద ఇచ్చిన రిజర్వేషన్లలో అక్రమాలు జరిగాయని అనేక మంది బాధితులు ఆధారాలతో సహా చెప్తున్నారని తెలిపారు. దీక్షలో కూర్చున్న వారికి కోడూరు కలపలతరెడ్డి, కార్తీక్ రెడ్డిలో పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి సురేష్, మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, గుండు బోయిన గోపాల్ యాదవ్, కాటూరు రామ్‌తులసి, వెంకటేశ్వర్లు, పార్వతి, సముద్రాల శంకరయ్య, సర్వేపల్లి సురేష్‌లు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది : ఎమ్మెల్యే



వెంకటగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త: పేదలకు కూటమి పర్వతం ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మంథ తుఫాను సందర్భంగా ఇల్లు కోల్పోయిన ముగ్గురు బాధితులకు ఎమ్మెల్యే కురుగొండ్ల నష్ట పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైపరీత్యాల వలన నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు చెప్పారు. మంతా తుఫాను వల్ల నష్టపోయిన బాధితులకు 12 వేల రూపాయలు చెక్కులను అందజేశారు. పేదలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సప్లై ఛానల్ పట్టించుకోని అధికారులు



వెంకటగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త: వెంకటగిరి, బాలాయపల్లి మండలాల్లో 14 చెరువులకు నీరు అందించే సప్లై ఛానల్ దుస్థితిలో ఉన్న జలవనరులశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. దాదాపు వెయ్యి ఎకరాలకు ఈ సప్లై ఛానల్ ద్వారా నీరు చేరుతాయి. వెంకటగిరి మండలం బంగారు పేట నుండి బాలాయపల్లి మండలం కయ్యూరు చెరువు వరకు ఈ కాలు రావడం రాజుల కాలంలో తవ్వించారు. కైవల్యా నదికి వరద వస్తే ఈ సప్లై ఛానల్ ద్వారా చెరువులకు నీరు చేరుతాయి. వెంకటగిరి మండలంలోని జంగాలపల్లి, అమ్మపాలెం, పాపమాంబాపురం, అగ్రహారం, ముద్దంపల్లి, బాలాయపల్లి మండలంలోని నిడిగల్లు, గాజులపల్లి, అరిగేపల్లి, కయ్యూరు గ్రామల చెరువులకు సప్లై ఛానల్ ద్వారా నీరు చేరుతాయి. సప్లై ఛానల్ మొత్తం గుర్రపుడి అక్క, కంపచెట్లతో నిండిపోయి ఉంది. వీటిని తొలగించకపోవడం వల్ల వర్షాలు పడ్డ చెరువులకు నీరు చేరవు. తెలుగు గంగ కాలువ నుండి కూడా ఈ చెరువులకు సప్లై ఛానల్ ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. ఈ వ్యవసాయ సీజన్లో ఈ కాలువను బాగు చేస్తే చెరువులు నిండుతాయని రైతులు తెలిపారు. ఉన్నతాధికారులు చర్య తీసుకొని కాల్వను బాగు చేయించాలని కోరారు.

## తూనికలు కొలతలు అధికారి దాడులు




వాకాడు, ఆగస్టు 8 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వాకాడు అశోక్ సెంటర్ వద్ద శనివారం తూనికులు కొలతలు శాఖ అధికారి బాబా సాహెబ్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. వ్యాపారిస్తులు ఉపయోగిస్తున్న త్రాసులు, తదితర సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణం వద్ద వచ్చిన ప్రజలకు కొలతలు, తూకాలు కరెక్ట్‌గా లేకపోతే చర్యలు తీసుకుంటామని వ్యాపారిస్తులను హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ కటాలలో ప్రజలకు కనిపించేలా వ్యాపారస్తులకు ఆయన సూచించారు, తూకాలంలో కొలతలలో తేడాలు వచ్చి మా దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కాపులకు రిజర్వేషన్స్ కల్పించాలి : కృష్ణయ్య



వెంకటగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త : కాపులకు రిజర్వేషన్స్ కల్పించాలని 11 జిల్లాల కాపు సంఘం సభ్యులు తోట కృష్ణయ్య తెలిపారు. సింధూర పార్క్ హోటల్‌లో ప్రముఖ న్యాయవాది చెన్ను శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రేటర్ రాయల సీమ పరిధిలోని 11 జిల్లాల బలిజ మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో తోట కృష్ణయను సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశానికి 11 జిల్లాల నుంచి ప్రముఖ కాపు, బలిజ నాయకులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, శ్రీకృష్ణదేవరాయల కాపు బలిజ ట్రస్ట్ సభ్యులు, కాపు జేఏసీ సభ్యులు, బాస్ సభ్యులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 11 జిల్లాల కాపు జేఏసీ సభ్యునిగా తనను ఎంపిక చేసినందుకు సభకు హాజరైన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, చిత్తూరు మాజీ ఎమ్మెల్యే ఏ.ఎస్. మనోహర్, టీటీడీ మాజీ సభ్యులు పోకల అశోక్, బాస్ తిరుపతి అధ్యక్షులు సురేష్, ఆల్ ఇండియా తెలుగుదేశం వైస్ ప్రెసిడెంట్ హరిప్రసాద్, ప్రొఫెసర్ ప్రసాద్, పుత్తూరు గోపి రాయులు, చిత్తూరు గిరి రాము, తులసి తదితరులతో పాటు 11 జిల్లాల నుంచి పలువురు కాపు, బలిజ ప్రముఖులు హాజరయ్యారు.

## పారిశ్రామిక ప్రగతికి మార్గదర్శిగా శ్రీసిటీ

**- 18 ఏళ్ళ సుస్థిర ప్రగతి ప్రస్థానం**




సత్యవేడు, ఆగస్టు 8 ప్రభాతవార్త: దక్షిణ భారతదేశంలో ఒక పారిశ్రామిక విప్లవానికి నాందిగా మొదలైన శ్రీసిటీ నేడు 18 వసంతాలను పూర్తి చేసుకుని ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో అంతర్జాతీయ పారిశ్రామిక హబ్‌గా ఎదిగింది. రాష్ట్రానికి తలమానికంగా, దేశ పారిశ్రామిక ప్రగతికి మార్గదర్శిగా సుస్థిర అభివృద్ధి సాధించింది. దేశ విదేశాల బ్యూరో కాట్లు, వ్యాపార ప్రతినిధులు, విద్యావేత్తలు అధ్యయనం చేసి ఉత్తమ మోడల్‌గా కీర్తి గడించింది. 8వేలకుపైగా ఎకరాల్లో విస్తరించి ఉన్న శ్రీసిటీలో ప్రస్తుతం 31 దేశాలకు చెందిన 260కుపైగా దేశ విదేశీ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. తద్వారా రూ.53 వేల కోట్లకుపైగా పెట్టుబడులు రూ.57,500 కోట్లకు పైగా ఎగుమతులు నమోదు కాగా, 75 వేల మందికిపైగా ప్రత్యక్ష ఉపాధి లభించింది. ఎయిర్ కండిషన్లు, ఆటో మొబైల్స్, మెట్రో కోచ్‌లు, ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్, ఆహార ప్రాసెసింగ్, వినియోగ వస్తువుల తయారీలో శ్రీసిటీ దేశంలో ప్రముఖ పారిశ్రామిక కేంద్రంగా నిలిచింది. డైకిన్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, ఇసుజు, ఆల్స్టమ్, మోండెలిజ్, కోల్‌గేట్, కెలాగ్స్, కింబర్లీ, క్లార్క్ వంటి అంతర్జాతీయ సంస్థలు ఇక్కడి నుంచి దేశీయ, విదేశీ మార్కెట్లకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తున్నాయి. సముద్ర తీర పోర్టులు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఎస్ఈజెడ్, ఎఫ్‌టీడబ్ల్యుజెడ్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ వంటి మౌలిక సదుపాయాలు శ్రీసిటీ అభివృద్ధికి బలంగా నిలిచాయి. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, ఓజీ ఇండియా ప్యాకేజీ సోలమ్ వంటి సంస్థల కొత్త పెట్టుబడులు, విస్తరణలతో శ్రీసిటీ దేశంలోని కూల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ఇప్పటికే డైకిన్, బ్లూ స్టార్ క్యారియర్, హావెల్స్ లాయిడ్, అంబర్, ఈప్యాక్ డ్యూరబుల్ సహా 10 ప్రధాన ఏసీ తయారీ సంస్థలు, 30కుపైగా విడిభాగాల తయారీ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. 2027 నాటికి దేశంలో తయారయ్యే ఎయిర్ కండిషనర్లలో దాదాపు 60 శాతం శ్రీసిటీ నుంచే ఉత్పత్తి అవుతాయని అంచనా. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీసిటీ విస్తరణకు అదనంగా 2 వేల ఎకరాలను కేటాయించడంతో ప్రపంచ స్థాయి పోటీతత్వాన్ని సామాజిక సమ్మిళిత అభివృద్ధిని,పర్యావరణ బాధ్యతను సమన్వయం చేస్తూ భారతదేశంలో తదుపరి దశ తయారీ రంగ ఆధారిత వృద్ధికి శ్రీసిటీ ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తోంది. ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడా శ్రీసిటీ 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి ఎన్‌టీఆర్ ట్రస్టు సహకారంతో శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన శిబిరంలో పలు పరిశ్రమలకు చెందిన ఉద్యోగులు 325 మంది రక్తదానం చేశారు. యాక్సెలెంట్ ఫార్మా, టీఐఎల్ హెల్త్‌కేర్, ఎన్‌జీసీ, టీహెచ్‌కే, రాక్‌వర్త్,బ్రేక్స్ ఇండియా తదితర పరిశ్రమల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. శిబిరంపై విశేష స్పందన రావడం పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు ఎంతో ముఖ్యమైన రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన దాతలను అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

## సూపర్ ఎల్ నినో ప్రభావంతో వర్షాభావం

**ఏఎన్‌జిఆర్ఏయూ డైరెక్టర్ ఆఫ్‌రీసెర్చ్ సుమతి**




చంద్రగిరి, ఆగస్టు 8 ప్రభాతవార్త: సూపర్ ఎల్ నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్నట్లు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ సుమతి తెలిపారు. మండల పరిధిలోని శానంబట్ల, బుచ్చినాయుడుపల్లి గ్రామాలలో శనివారం ఆమె రైతులకు సూపర్ ఎల్ నినో ప్రభావంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాధారణంగా జూన్, జూలై నెలల్లో నైరుతి రుతుపవనాల రాకతో సాధారణ వర్షపాతం నమోదవుతుందని అన్నారు. అయితే ఏడెనిమిది సంవత్సరాలకొకసారి ఎల్‌నినో ప్రభావం వలన జూలై, ఆగస్టు నెలల్లో కూడా వాతావరణం వేడిగా వుంటూ వర్షపాతం తగ్గుముఖం పడుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ఏర్పడి అతి తక్కువ వర్షపాతం నమోదైనట్లు వివరించారు. పరిస్థితి ఇదేరీతిన కొనసాగితే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటి పంటలకు తగిన నీరు లభించక క్షామం ఏర్పడుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతులు వరి, చెరకు పంటలు కాకుండా మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దు తిరుగుడు, పప్పుధాన్యాలు వంటి పంటలపై దృష్టి సారించాలన్నారు. ప్రతి రైతు ఎకరాకు రూ.168/-లు చెల్లించి పంటల భీమా తప్పక చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌జిఆర్ఏయూ శాస్త్రవేత్తలు మురళీకృష్ణ, కరీముల్లా, ప్రసాద్, మండల వ్యవసాయ విస్తరణాధికారులు మురళీధర్, అమీర్, ప్రజ్ఞ, భరత్ గణేష్, విఏ సుమతి, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో జిల్లా బృందం పంటల పరిశీలన

యాదమరి, ఆగస్టు 8 ప్రభాతవార్త: తీవ్ర వర్షాభా పరిస్థితుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావంను సమర్థవంతంగా ఎదుర్కొని రైతులకు మేలు చేయడానికి ఎల్‌నినో జిల్లా బృందం శనివారం యాదమరి మండలం మోర్థానపల్లి, మజరా కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్, సైంటిస్ట్ డాక్టర్ ఎ.రామకృష్ణారావు, చిత్తూరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ హారతి, ఎస్వీ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ తిరుమలరెడ్డి, బోధనా సిబ్బంది ప్రశాంతి, షబానా, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దీపలు సంయుక్తంగా కలిసి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామకృష్ణారావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పంటలను రైతులు ఎలా సంరక్షించుకోవాలో వివరించారు. పంట వాడిపోయినట్లైతే యూరియా 2 శాతం(20 గ్రాముల నీటికి) పిచికారా చేయడం వల్ల 20 రోజుల వరకు పంటను సంరక్షించుకోవచ్చునన్నారు. అలాగే వర్షాభావ పరిస్థితుల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా వున్నప్పుడు వేరుసెనగ పంటలో రసం పీల్చే పురుగులు ఆశించి నష్టం కలిగిస్తున్నాయని, వాటి నివారణకు పురుగుల మందులు పిచికారి చేయకుండానే పసుపు రంగు జిగురు అట్టలు, నీలి రంగు జిగురు అట్టలు ఎకరాకి 25 నుండి 50 పెట్టుకోవాలని, ఆకు తినే గొంగళి పురుగులు నివారణకు లింగాకర్షణ బట్టలు ఎకరానికి పది చెప్పున పొలంలలో పెట్టుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికారి సంస్థ సిబ్బంది పార్వతి, సరిత, రైతు సేవా కేంద్రం, విఎఏ యాస్మిన్, రైతులు , ఎస్వీ వ్యవసాయ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమానికి జగనన్న అండ

**మాజీ మంత్రి రోజా**




పుత్తూరు(నగరి), ఆగస్టు 8 ప్రభాతవార్త : ప్రకృతిని, సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలుగా పరిరక్షిస్తున్న గిరిజనులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహనరెడ్డి హృదయంలో ప్రత్యేక స్థానం వుందని మాజీ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటేనే గిరిజనుల పార్టీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా వున్నపుడు జగనన్న గిరిజనుల సంక్షేమానికి అండగా నిలిచారని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం నగరి పట్టణంలోని తన కార్యాలయంలో రోజా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రతి మహిళకు ఆమె స్వయంగా చీర అందించారు. ఒక అగ్ని ప్రమాదంలో ఆటో కాలిపోయి జీవనోపాధి కోల్పోయిన నగరి మునిసిపాలిటీకి చెందిన గిరిజన నాయకుడు రాజాకు కొత్త ఆటో కొనుగోలు చేసి ఇచ్చి, అతని కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సోదరీ, సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో గిరిజనుల సంక్షేమానికి జగనన్న పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, చేయూత, అసరా, అమ్మఒడి వంటి అనేక పథకాలు గిరిజనులకు అందించారని తెలిపారు. గిరిజన సంక్షేమం, అభివృద్ధి, వారి హక్కుల పరిరక్షణ కోసం వైసిపి వారికి అండగా వుంటుందని తెలిపారు. గిరిజనుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ది చెప్పాలని గిరిజనులకు పిలుపునిచ్చారు.

## రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలు పంపిణీ



పుత్తూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాజముద్రతో కూడిన భూముల పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ తెలిపారు. పుత్తూరు రూరల్ మండలం వేపగుంట గ్రామంలో శనివారం పలువురు రైతులకు ఆయన రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ ఫోటోతో పాస్ పుస్తకాలు పంపిణీ చేయడంతో ప్రజలు తమ భూమిపై హక్కు కోల్పోతామని భయాందోళనలకు గురయ్యారని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల ఫోటోలతోనే రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుండడం వల్ల ప్రజల్లో ఆందోళన తొలగిపోయి ఆనందంగా వున్నారని తెలిపారు. అనంతరం స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య, రూరల్ పార్టీ అధ్యక్షుడు అరవ బాలాజీ, మాజీ ఎంపిటిసి సుమతి, తహశీల్దారు డి.సి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో వరుస చోరీలు...పోలీసులకు ఫిర్యాదు

కుప్పం, ఆగస్టు 8 ప్రభాతవార్త: మున్సిపల్ పరిధిలోని పరమసము ద్రం, పలార్లపల్లి, గోనుగూరు గ్రామాల్లో ఉన్న ఆలయాల్లో ఒకే రోజు చోరీలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. గోనుగూరు సమీపంలోని శ్రీ చౌడేశ్వరమ్మ ఆలయం, పరమసముద్రంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, వైష్ణవి గంగమ్మ ఆలయం, పలార్లపల్లిలోని ఊరి గంగమ్మ, పెద్దపల్లి గంగమ్మ ఆలయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడినట్లు చెప్పారు. పలు ఆలయాల్లో హుండీలు పగలగొట్టి అందులోని నగదును సైతం తస్కరించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. కాగా పరమసముద్రం శ్రీ వేణుగోపాలసా ్వమి ఆలయ అర్చకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయంలో పది గ్రాముల బంగారం, నాలుగు కిలోల వెండి చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు గ్రామస్తులు, అర్చకులు ఫిర్యాదు చేశారు. ఇటీవలే మండలంలోని పైపాళ్యం మారియమ్మ ఆలయంలో సైతం చోరీ జరిగింది. అలాగే కుప్పం పట్టణంలోని హెచ్‌పి రోడ్డులోని శ్రీ సాయిబాబా ఆలయంలో చోరీకి గుర్తు తెలియని వ్యక్తులు ప్రయత్నించి స్థానికులు గమనించి కేకలు వేయగా పరారయ్యారు.

# పౌరాణిక పద్యనాటికలతో అలరించిన కళాకారులు

**తిరుపతి విద్య ఆగష్టు 8 ప్రభాత వార్త**

తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో శనివారం ఐదో రోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పౌరాణిక పద్యనాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. భక్తిరస పౌరాణిక పద్యనాటిక హిరణ్యకశిపుడు తో పాటు టీజీవీ కళాక్షేత్రం, కర్నూలు వారు సమర్పించిన శ్రీకృష్ణ కమలపాలిక పద్యనాటకాన్ని కళాకారులు ప్రదర్శించారు. హిరణ్యకశిపుడు నాటికలో ప్రహ్లాదుడి విష్ణుభక్తి, హిరణ్యకశిపుని అహంకారం, శ్రీహరిపై అతడికి ఉన్న ద్వేషం ప్రధానంగా చూపించారు. ప్రహ్లాదుడిని హరినామస్మరణకు దూరం చేసేందుకు హిరణ్యకశిపుడు చేసిన ప్రయత్నాలు విఫలమవడం, చివరకు స్తంభం నుంచి నరసింహస్వామి అవతరించి హిరణ్యకశిపుని సంహరించే ఘట్టాలను కళాకారులు ఆకట్టుకునేలా ప్రదర్శించారు. అనంతరం ప్రదర్శించిన శ్రీకృష్ణ కమలపాలిక పద్యనాటకంలో మహాభారతంలోని హిడింబి, భీముడు, ఘటోత్కచుడు, కర్ణుడు, అర్జునుడి పాత్రల ద్వారా త్యాగం, వీరత్వం, ధర్మం వంటి అంశాలను ఆవిష్కరించారు. హిడింబి



భీముడిని వరించడం, ఘటోత్కచుడి జననం, అతడి విద్యాభ్యాసం, కురుక్షేత్ర యుద్ధంలో ఘటోత్కచుడి వీర విజృంభణ, కర్ణుడు శక్తి ఆయుధంతో అతడిని సంహరించే ఘట్టాలను ప్రదర్శించారు. అర్జునుడి ప్రాణాలను కాపాడేందుకు ఘటోత్కచుడు తన ప్రాణాలను త్యాగం చేసిన వైనాన్ని నాటకంలో ప్రధానంగా చూపించారు. శ్రీకృష్ణ

### హిరణ్యకశిపుడు, శ్రీకృష్ణ కమలపాలిక ప్రదర్శనలు

కమలపాలిక్తకు కీ.శే. పల్లేటి లక్ష్మీ ్మకులశేఖర్ రచన అందించగా, కళారత్న పత్తి ఓబులయ్య దర్శకత్వం వహించారు. శ్రీకృష్ణుడిగా జి.వి. శ్రీనివాసరెడ్డి, నారదుడిగా ఆర్. సామ్యూల్, భీముడిగా సి. నవీన్‌కుమార్, అర్జునుడిగా కె. బాలవెంకటేశ్వర్లు, ఘటోత్కచుడిగా వాల్మీకి రాముడు, అలంబాసురుడిగా పి. భాస్కర్, కర్ణుడిగా ఎస్. ఆంజనేయులు, కమలపాలికగా స్వాతిప్రియ తదితరులు పాత్రలు పోషించారు. పౌరాణిక పద్యాలు, సంగీతం, అభినయంతో సాగిన ప్రదర్శనలను ప్రేక్షకులు ఆసక్తిగా తిలకించారు. కళాకారుల నటన, పద్య పఠనం, వేదికపై ప్రదర్శించిన వివిధ ఘట్టాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని కార్యదర్శి కొత్తపల్లి మునిరత్నం, సంయుక్త కార్యదర్శులు మర్ధం గజేంద్ర, కొలత్తూరు భాస్కర్ రెడ్డి, కోశాధికారి డి. గోపాల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యవర్గ సభ్యులు నాదముని రెడ్డి, పి. వీరాచారి, బి. మల్లికార్జునయ్య, ఎం. కోదండపాణి తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి.బాలిశెట్టి హరిప్రసాద్

### స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం అవకాశాలు కల్పించాలి




**తిరుపతి విద్య, ఆగష్టు 8 ప్రభాతవార్త**

గ్రేటర్ రాయలసీమ పరిధిలోని 11 జిల్లాల్లో బలిజ సామాజిక వర్గానికి జనాభా నిష్పత్తి మేరకు రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యం కల్పించాలని గ్రేటర్ రాయలసీమ బలిజ మహాసభ నాయకులు కూటమి ప్రభుత్వాన్ని కోరారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సీనియర్ న్యాయవాది శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ టీటీడీ బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం విజయానికి బలిజ సామాజిక వర్గం కీలకంగా పనిచేసిందన్నారు. గ్రేటర్ రాయలసీమలో బలిజ సామాజిక వర్గానికి గణనీయమైన జనాభా ఉందని, రాజకీయంగా కూడా బలమైన ప్రభావం చూపుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో బలిజలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో జరగనున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బలిజలకు తగిన అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. మేయర్, చైర్మన్, జడ్పీ చైర్మన్, ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ తదితర పదవుల్లో కనీసం 10 శాతం అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి విజయానికి కృషి చేసిన బలిజ నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. గ్రేటర్ రాయలసీమ పరిధిలో సుమారు 30 లక్షలకు పైగా బలిజ జనాభా ఉందని, సుమారు 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే స్థాయిలో తమ సామాజిక వర్గం ఉందని మహాసభ నాయకులు తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థుల విజయానికి బలిజ వర్గం నుంచి గణనీయమైన మద్దతు లభించిందని పేర్కొన్నారు. బలిజ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హరిప్రసాద్ సూచించారు. కుల ధ్రువీకరణ పత్రాలు, రిజర్వేషన్ సౌకర్యాలతో పాటు హాస్టళ్లు, గురుకులాలు, స్టడీ సర్కిళ్లలో విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. కాపు భవనాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని మహాసభ నాయకులు కోరారు. భవనాల నిర్వహణకు బలిజ ప్రతినిధులతో కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బలిజ సామాజిక వర్గానికి రాజకీయ, విద్యా, సామాజిక రంగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## వీధిపోరాటాలతో రాజకీయ డ్రామా కట్టిపెట్టు

### -కర్నూలులో టీచర్ల ర్యాలీతో వాస్తవాలు చూడు -రాగల ఆనంద గౌడ్

**తిరుపతి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**



సిఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ రాష్ట్ర యువతను ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీలో నిష్ణాతుల్ని చేయాలని చూస్తుంటే వైసిపి నేత జగన్ గొడ్డళ్లు, కత్తులు చేతికిచ్చి రప్పా రప్పా రాజకీయాలు చేయిస్తున్నాడని తెలుగుయువత రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆనంద్ గౌడ్ మ ండిపడ్డారు. న్యాయస్థానాలు చీవాట్లు పెట్టినా ప్రభుత్వం, అధికారులు స్పష్టమైన వివరణ ఇచ్చినా మెగా డీఎస్సీ పై జగన్ వైఖరి పాడిందే పాటరా అన్నతీరుగా ఉందని విమర్శించారు. జగన్ మెగా డిఎస్సీ అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం వినియోగించుకుంటూ యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాడని అన్నారు. నిరసన దీక్షల పేరుతో ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించడం ముమ్మాటికీ వైసీపీ రాజకీయ డ్రామానే అని అన్నారు .న్యాయపోరాటాలు చేయడానికి సరైన ఆధారాలు లేనందునే జగన్ ,వైసీపీ నేతలు చివరకు వీధిపోరాటాలకు దిగారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర యువత జీవితాలు బాగుపడటం,వారికి బంగారు భవిష్యత్ లభించడం జగన్ కు ఏ కోశానా ఇష్టం లేదని అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు జాబ్ క్యాలెండర్ , మెగా డీఎస్సీ పేరుతో యువతని మోసగించిన జగన్ ,చివరకు గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసల్ని చేశాడని పేర్కొన్నాడు. కర్నూల్ లో మెగా డీఎస్సీ 2025 టీచర్ల ర్యాలీని చూసైనా బుద్ధి తెచ్చుకోవాలని వైసిపి నేతలకు హితవు చేశారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో తప్పులు జరిగాయని, అర్హులకు అన్యాయం జరిగిందని నిరూపించే ఆధారాలుంటే జగన్ వాటిని అసెంబ్లీలో బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు.

## ఇద్దరికీ డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎంబీఏ విభాగం పరిశోధక విద్యార్థిని యడ్లపల్లి శాంతిప్రియ కి వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆచార్య బి. విజయలక్ష్మి ్మ పర్యవేక్షణలో ఎంపవరింగ్ ది రూరల్ విమెన్ త్రూ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కె. అనురాధ గారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు సహచర విద్యార్థులు, ఆచార్యులు అభినందనలు తెలిపారు.

**-పద్మజకు డాక్టరేట్ :** మహిళా విశ్వవిద్యాలయం న్యాయశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని తాల్లూరు పద్మజకు డాక్టరేట్ పట్టా ప్రదానం చేయబడింది. న్యాయశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సునీత కాణిపాకం పర్యవేక్షణలో"జువెనైల్ డెలింక్వెన్సీ అండ్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ఇన్ ది ఎరా ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎ కేస్ స్టడీ ఇన్ రాయలసీమ రీజియన్ ఏపీ" అనే అంశంపై తాల్లూరు పద్మజ తన పరిశోధనా గ్రంథాన్ని సమర్పించారు. ఈ పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయం ఆమోదించడంతో ఆమెకు డాక్టరేట్ పట్టా ప్రదానం చేసినట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం!

### – టీడీపీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**పిచ్చాటూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలతో మమేకమై ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి ముందుంటానని భరోసా ఇచ్చారు. పిచ్చాటూరు మండల కేంద్రంలో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జాతీయ రహదారి సమీపంలోని లైట్‌హౌస్ వద్ద రూ.12 లక్షల వ్యయంతో 300 మీటర్ల మేర చేపట్టనున్న సిమెంట్ రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన ర్యాలీ, సమావేశంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. టీడీపీతో తన అనుబంధాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం భావోద్వేగంగా వ్యక్తం చేశారు. కట్టెకాలే వరకు టీడీపీ తోనే ఉంటా అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా మెగా డీఎస్సీ నిర్వహించిందని ఎమ్మెల్యే తెలిపారు. డీఎస్సీ విషయంలో వైకాపా అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పిచ్చాటూరు జాతీయ రహదారి సమీపంలోని లైట్‌హౌస్ వద్ద రూ.12 లక్షల వ్యయంతో 300 మీటర్ల మేర నిర్మించనున్న సిమెంట్ రహదారి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ సీనియర్ నేత ఇళంగోవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పిచ్చాటూరు బజారులో ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు.

**– పార్టీ పటిష్టతకు కృషి** సత్యవేడు నియోజకవర్గ టీడీపీ బూత్ లెవల్ ఇన్‌చార్జి కోనేటి సుమన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేస్తామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## డీఎస్సీ-2025 అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరపాలి



### ఎన్‌ఎల్‌ఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు సుందరరాజు సంఘీభావం

**తిరుపతి విద్య, ఆగస్టు 8 ప్రభాతవార్త**

డీఎస్సీ-2025 ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేయించాలని, నిరుద్యోగ భృతి రూ.3 వేలు విడుదల చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శనివారం మూడో రోజుకు చేరుకుంది. తిరుపతి రూరల్‌లో నిర్వహిస్తున్న దీక్షకు నేషనల్ లా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎన్‌ఎల్‌ఎస్‌ఏ) జాతీయ అధ్యక్షుడు సుందరరాజు నేతృత్వంలోని బృందం సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా సుందరరాజు మాట్లాడుతూ.. మెగా డీఎస్సీ-2025 నియామకాలను నిరుద్యోగ యువత స్వాగతించిందన్నారు. అయితే స్పోర్ట్స్ కోటాలో సుమారు 400కుపైగా ఉద్యోగాల భర్తీలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సీబీఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, డిగ్రీ పూర్తిచేసిన నిరుద్యోగులకు రూ.3 వేల భృతి అందడం లేదని అన్నారు. జూనియర్ న్యాయవాదులకు రూ.10 వేల స్టైపెండ్ అందించే హామీ కూడా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ఈ సమస్యలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని సుందరరాజు తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎన్‌ఎల్‌ఎస్‌ఏ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌ఎల్‌ఎస్‌ఏ జాతీయ కార్యదర్శి మోహన్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు డానియల్, జిల్లా కార్యదర్శి ప్రకాష్, ఎస్వీ యూనివర్సిటీ ఎన్‌ఎల్‌ఎస్‌ఏ అధ్యక్షుడు చింటూ, కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగలాపురం బైపాస్‌లో వాహనాల తనిఖీలు



**నాగలాపురం, ఆగస్టు 8 ప్రభాత వార్త:** నాగలాపురం మండలం లోని నాగలా పురం బైపాస్‌లో శనివారం సాయం త్రం ఎస్ఐ సునీల్ ఆధ్వ ర్యంలో పోలీ సులు విస్తృతంగా వాహ నాల తని ఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ తదితర వాహన పత్రాలను పరిశీలించారు. వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. అలాగే అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని ఎస్ఐ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన గవర్ల కృష్ణయ్య

**కేవీబీపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కేవీబీపురం మండలం అంజూరు మాజీ సర్పంచ్ సురేష్‌ని వైసీపీ అధ్యక్షుడు గవర్ల కృష్ణయ్య పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు సదాశివపురం మాజీ సర్పంచ్ జి.కె.రామమోహన్‌వర్మ, కేవీబీ పురం మాజీ సర్పంచ్ గిరిబాబు, ఆరె డిల్లీబాబు, అంజూరుపాళెం మాజీ సర్పంచ్ గిరి, గుంటిపేడు మాజీ సర్పంచ్ మురళి, స్థానిక నాయకులు ఉన్నారు.

## మట్కా రాకెట్ గుట్టురట్టు - నిందితుల అరెస్టు

**సత్యవేడు, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

సత్యవేడు పట్టణంలో అక్రమంగా సాగుతున్న మట్కా(కాటన్ బెట్టింగ్) రాకెట్‌ని పోలీసులు రట్టు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలు, పుత్తూరు డీఎస్పీ, సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణలో సత్యవేడు సబ్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది శుక్రవారం రాత్రి మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.12 వేల నగదు, మొబైల్ ఫోన్‌ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం ఆగస్టు 7 రాత్రి సుమారు 8 గంటల సమయంలో సత్యవేడు టౌన్, పల్లపు వీధిలోని శంకర్ టీ షాపు వద్ద కొందరు వ్యక్తులు గుంపుగా చేరి అక్రమంగా నంబరు బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ముగ్గురు నిందితులను సిబ్బంది చాకచక్యంగా చుట్టుముట్టి ఎం.శ్రీనివాసులు, శీనయ్య(65), పల్లపువీధి సత్యవేడు(ప్రధాన నిర్వాహకుడు) ఎం.వెంకటేష్, ఎర్రయ్య(56), కోటవీధి, సత్యవేడు(ఏజెంట్), పి.బాబు(54), డిపో రోడ్డు, సత్యవేడు(ఏజెంట్) పట్టుకున్నారు. నిందితులు 1 నుంచి 100 వరకు ఉన్న నంబర్లతో మట్కా చీటీలను విక్రయిస్తూ రూ.1 చెల్లిస్తే లాటరీ వచ్చిన నంబరుకు రూ.60 ఇస్తామని ప్రజలను మోసగిస్తున్నట్లు విచారణలో అంగీకరించారు. వీరు ఫేస్‌బుక్ ఆధారంగా వచ్చే లాటరీ ఫలితాల ప్రకారం ఈ బెట్టింగ్ సాగిస్తున్నట్లు తేలింది. సేకరించిన డబ్బును వరదయ్యపాళెం మండలం కాందారపాళెంకు చెందిన మచ్చ తులసీరాం అనే వ్యక్తికి పంపిస్తూ కమీషన్ పొందుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరి పరిధిలో దీనాలు, శేఖర్ అనే మరికొందరు కూడా ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నట్లు నిర్ధారణ అయింది. నిందితులపై కేసు నమోదు చేసినట్లు, పరారీలో ఉన్న మచ్చ తులసీరాం, దీనాలు, శేఖర్‌ల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మట్కా, జూదం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



***తిరుపతి, ఆగస్టు 8 ప్రభాతవార్త:*** వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహంతో మన తిరుపతి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్ర మంలో భాగంగా శనివారం భక్తులకు అన్న ప్రసాద వితరణ భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. తిరుపతి టీ.కె. స్ట్రీట్ సమీపంలోని కొత్త వీధి వద్ద సాయంత్రం 6 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మన తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోడ్డిండ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా ఆలయానికి విచ్చేసే భక్తులకు సేవ చేయడంతో పాటు, సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష ్యంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈరోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి తపసి జైపాల్ రెడ్డి, వరలక్ష్మి ్మ కుటుంబ సభ్యులు అన్నదాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మన తిరుపతి ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకుడు తపసి మురళి రెడ్డి,,ఉపాధ్యక్షుడు పొన్నా రవికుమార్, ప్రెస్ క్లబ్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, నాగబాల, ధనుంజయ యాదవ్,సాయికుమార్, అనిల్ కుమార్, రెడ్డమ్మ గొడ్డిండ్ల , శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్త వినోద్ రాయల్, కీర్తి , అర్చన,భారతి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన



**తిరుపతి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**

తిరుపతి నగరం శనివారం తెల్లవారుజామున భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. బ్రహ్మముహూర్తంలోనే భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుట గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుండి గోవింద నామస్మరణతో నగర సంకీర్తన ప్రారంబమైంది. సంకీర్తన అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి ,ప్రముఖ ప్రవచనకర్త చంద్రమోళి, మునెప్పగారి మునినాథరెడ్డి, పి కృష్ణమరాజు , వాసుదేవ రెడ్డి , అన్నూరు మునిరత్నమాచారి, పురుషోత్తమ యాదవ్, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, అరుణమ్మ, జయమ్మ, విజయకుమారి, అమరావతి, పావని, ఉషశ్రీ, సుశీల, రేవతి, ఉమా, పద్మ, వై.పద్మావతి, సిద్ధమ్మ, ధనమ్మ, కల్పన, నాగరాజమ్మ,పద్మావతి, కళ్యాణి, సుశీలమ్మ, నాగరాజు రెడ్డి, అత్తూరు నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం

### భవన్స్ వార్షిక క్రీడా దినోత్సవంలో శ్రీకాంత్ ప్రసాద్ విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలి




**తిరుపతి విద్య, ఆగష్టు 8 ప్రభాతవార్త**

తిరుపతిలోని భారతీయ విద్యాభవన్ శ్రీ వెంకటేశ్వర విద్యాలయంలో వార్షిక క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ భారత క్రికెటర్, భారత జట్టు సీనియర్స్ సెలక్షన్ కమిటీ సభ్యుడు మన్నవ శ్రీకాంత్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులచే ఒలింపిక్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ క్రీడా విన్యాసాలు, డ్రిల్స్ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంబ్రెల్లా, లీవ్స్, మాస్, కంజీర, హూప్స్, డంబల్స్, శారీ తదితర డ్రిల్స్‌ను విద్యార్థులు ప్రదర్శించగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన భారతీయ విద్యాభవన్ గౌరవ సంచాలకులు, కోశాధికారి డా. ఎన్. సత్యనారాయణ రాజు మాట్లాడుతూ.. విద్యార్థులకు సాంప్రదాయ కళలతో పాటు ఆధ్యాత్మిక విలువలు, క్రీడలను ప్రోత్సహిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి భారతీయ విద్యాభవన్ కృషి చేస్తోందన్నారు. ముఖ్యఅతిథి శ్రీకాంత్ ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రదర్శించిన డ్రిల్స్ అద్భుతంగా ఉన్నాయన్నారు. భారతీయ విద్యాభవన్ విలువలతో కూడిన విద్యను అందిస్తోందని ప్రశంసించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ తల్లిదండ్రులు ఇంట్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ముఖ్యఅతిథులను కార్యక్రమ నిర్వాహకులు దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, తిరుపతి కేంద్ర కమిటీ సభ్యులు, పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు డి. పద్మజ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తిరుపతిలో జోయాలుక్కాస్ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో

### ఆగస్టు 23 వరకు ప్రత్యేక ప్రదర్శన..



### రూ.లక్షకు పైగా వజ్రాభరణాల కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం

**తిరుపతి విద్య, ఆగష్టు 8 ప్రభాతవార్త**

వజ్రాభరణాల ప్రత్యేక ప్రదర్శనకు తిరుపతి వేదికైంది. జోయాలుక్కాస్ తిరుపతి షోరూంలో బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో శనివారం ప్రారంభమైంది. ఆగస్టు 23వ తేదీ వరకు ఈ ప్రత్యేక ప్రదర్శన కొనసాగనుంది. వజ్రాభరణాల్లో సంప్రదాయ డిజైన్లతో పాటు ఆధునిక అభిరుచులకు అనుగుణంగా రూపొందించిన విభిన్న ఆభరణాలను ఈ సందర్భంగా ప్రదర్శనకు ఉంచారు. వివాహ వేడుకలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన డైమండ్ సెట్లతో పాటు, రోజువారీ వినియోగానికి అనువుగా ఉండే ఆధునిక డిజైన్లు, ప్రత్యేక సందర్భాల్లో ధరించేందుకు అనువైన ఆభరణాలు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయి. సంప్రదాయ కళాత్మకతను ఆధునిక డిజైన్ శైలితో మేళవించిన ఆభరణాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. వజ్రాభరణాల రూపకల్పనలో విభిన్న శైలులను పరిచయం చేయడంతో పాటు, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పలు రకాల డిజైన్లను ఒకే చోట అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జోయాలుక్కాస్ సంస్థ తెలిపింది. వివాహాలు, ప్రత్యేక వేడుకలు, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా వివిధ మోడళ్లను ప్రదర్శనలో ఉంచినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ.. వజ్రాల శాశ్వత సౌందర్యాన్ని, ఆభరణాల రూపకల్పనలో తమకున్న నైపుణ్యాన్ని బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ద్వారా వినియోగదారులకు పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తమ సంస్థ ప్రయాణంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. పండుగ సీజన్‌ను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన ద్వారా ప్రత్యేకమైన డిజైన్లను వినియోగదారులు చూసి ఎంపిక చేసుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. ప్రదర్శన సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్‌ను కూడా సంస్థ ప్రకటించింది. రూ.1 లక్ష లేదా అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలను కొనుగోలు చేసే వారికి ఉచితంగా బంగారు నాణెం అందించనున్నట్లు తెలిపింది. ఈ ఆఫర్ ప్రదర్శన జరిగే కాలానికి మాత్రమే వర్తిస్తుందని సంస్థ స్పష్టం చేసింది. వజ్రాభరణాలపై ఆసక్తి ఉన్న వినియోగదారులు ఈ ప్రదర్శనను సందర్శించి వివిధ రకాల డిజైన్లను పరిశీలించవచ్చని జోయాలుక్కాస్ ప్రతినిధులు తెలిపారు. తిరుపతిలోని జోయాలుక్కాస్ షోరూంలో ఆగస్టు 8 నుంచి 23 వరకు బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో కొనసాగుతుందని వెల్లడించారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## చెరువుకట్టను చదును చేస్తున్న ఆక్రమణదారులు!



తొట్టంబేడు,ఆగస్టు 8 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలంలో ఆక్రమణ దారులు రెచ్చిపోయి, చెరువు కట్టలను చదును చేస్తున్నట్లు సమాచారం. చెరువలోతట్లు మట్టిని అక్రమ రవాణా చేస్తూ, జేబులు నింపుకుంటున్నారు. ప్రశ్నించిన అధికారులకు తృణమోపణమో సమర్పించి తమ పని యథావిధిగా కొనసాగిస్తున్నారు. అయితే ఈ అక్రమాలకు సంబంధించి స్పందించి విచారించి చర్యలు తీసుకోవాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, ఇప్పటికైనా పట్టించుకోవాలని ప్రజల ఆవేద చెందుతున్నారు. తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు పరిసరాల్లోని పంచాయతీల్లో నాయకుల వత్తాసుతో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు.అలాగే చెరువు లోతట్టు ఆక్రమించుకుని, రోడ్లు వేసుకుంటున్నారు. చెరువులో ఫెన్సింగ్‌లు వేసినా ఇటు ఇరిగేషన్ అధికారులు కానీ అటు రెవెన్యూ అధికారులు పట్టించుకోవటం లేదు. ఇక కనపర్తి పరిసరాల్లో జీవనది స్వర్ణముఖి నదిని నిర్జీవం చేస్తూ ఇసుకను తోడేస్తున్నారు. పది కాలాల పాటు కొనసాగాల్సిన తెలుగుగంగ కట్టను చదును చేసి ఇళ్ళు నిర్మించుకుంటున్నారు. ఈనేపథ్యంలో కొత్తగా శుక్రవారం రాత్రి మండలంలోని కంచనపల్లి పంచాయతీలోని చెరువు కట్టను, ఓ కజ్జాదారుడు ఎం చక్కా చదును చేసేసాడు. తన పొలాల్లోకి రోడ్డుతో పాటు పైపులు పూడ్చుకున్నాడు. ఈ ప్రాంతాల్లో చెరువులను కాపాడాలని 'ప్రభాతవార్తలో' వార్త ప్రచురితమైంది. ఎవరో ఒక రాజకీయ నాయకుని పేరు చెప్పి తమ ఆక్రమణల పర్వాన్ని సాగిస్తున్నారు. ఈ సమస్యలు అధికారులకు తెలియని కాదు. కానీ రాతమూలకంగా ఫిర్యాదు రాలేదని చెప్పటం గమనిస్తే అధికారుల జవాబుదారి తనం తెలుస్తుంది.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పాదయాత్రలు



శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై 'గల్లి నుంచి ఢిల్లీ' వరకు పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోడ్ల గోపి వివరించారు. మార్పు కోసం చేపట్టిన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని అందుకే ప్రజా ఉద్యమంగా పాదయారతలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ నెల 6 నుంచి 15 వరకు పాదయాత్రలు నిర్వహిస్తున్నామన్నారు. పాదయాత్రలు సెప్టెంబర్ 1నచలో ఢిల్లి కార్యక్రమాలను జయప్రదం చేయటానికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరల పెరుగుదలనుత క్షణమే ఆరికట్టాలని సార్వత్రిక విద్య,ఆరోగ్యం అందుబాటులోకి తేవాలని పంటలకు కనీస మద్దతు ధరలను చట్టబద్దత కల్పించాలని, బ్యాలెట్ పేపర్ పద్దతిలో ఎన్నికలు నిర్వహించాలన్నది ప్రధాన డిమాండ్ అన్నారు.మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలన్నారు. కార్మికుల హక్కులను పరిరక్షించాలన్నారు. దళితులపై జరుగుతున్న అకృత్యాలను దాడులను నిలిపి వేయాలని ప్రచారంతో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమాల్లో మండల కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, సి.రాజయ్య జనార్ధన్, మురళి,మునెమ్మ, గోపి,మహేష్ ప్రేమ్ లోకయ్య, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్థానికేతరుల పట్టాలను రద్దు చేయాలి!



శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో స్థానికేతరులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేసి న్యాయం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్‌రెడ్డి డిమాండ్ చేసారు. శనివారం సిపిఐ కమిటి సభ్యులు మండలంలోనిరెడ్డిపల్లి, ఓబుళాయిపల్లి, ఎర్రమరెడ్డి పల్లి, గంగల పూడి గ్రామాల్లో స్థానికేతరులైన తిరుపతి వెంకటగిరి వాసులకు ఇచ్చిన భూములను పరిశీలించారు. వారు ఇక్కడ భూములు తీసుకొని రియల్ ఎస్టేట్ భూములుగా మార్చి విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడ ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మూడో విడత,నాల్గవ విడత ఇచ్చిన ప్రభుత్వ భూములను 22ఏ కిందరాబడిన భూములను తక్కువ ధరలకు యథేచ్చగా రియల్‌ఎస్టేట్ వ్యాపారులుకొనుగోలు చేసి రియల్‌ఎస్టేట్‌గా మార్చటం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఒక్క సెంటు భూమిని కూడా ఇవ్వలేదన్నారు. ఎన్నికల ముందు అరచేతిలో స్వర్గం చూపిన నాయకులు అధికారం వచ్చిన తరువాత పేదల గురించి పట్టించుకోవటం లేదని ధ్వజమెత్తారు. ఈ భూములకు సంబంధించి జిల్లా కలెక్టర్ స్పందించి స్థానికేతరుల పట్టాలను రద్దు చేసి స్థానికులైన నిరుపేదలకు పంచిపెట్టాలని డిమాండ్ చేసారు. హరినాథ్‌రెడ్డితో పాటు జిల్లా కార్యదర్శి మురళి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య,మండల కార్యదర్శి మించల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియు నుంచి సిఐటియులోకి



శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని అంగన్‌వాడీలు ఐఎఫ్‌టియునుంచి సిఐటియు లోకి మారినట్లు తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం తొండమనాడు సెక్టార్ సమావేశం నిర్వహించారు. తొండమనాడు సెక్టార్ సిఐటియు కార్యదర్శి వాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఊరందూరు సెక్టార్లో ఉన్న అంగన్‌వాడి కార్యకర్తలు కొంత మంది ఐఎఫ్‌టియు కార్యకర్తలు సిఐటియులోకి చేరటం అభినందనీయం అన్నారు. సిఐటియు కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మణెమ్మ,కార్యదర్శిగా వాణి,కోశాధికారిగా ప్రమీలమ్మ, ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ గతంలో తామంతా తల్లిలాంటి సిఐటియు నీడనే ఉన్నామన్నారు. కానీ అనివార్యకారణాలతో బయటకువెళ్ళాల్సి వచ్చిందన్నారు. అంగన్‌వాడి యూనియన్ కోశాధికారి రాజేశ్వరి, జిల్లా అంగన్‌వాడి యూనియన్ కమిటి సభ్యులు రేవతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, గురునాధం, గురవయ్య, రేవతి, మునీశ్వరి, వెంకటరమణమ్మలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఏపీ టెట్-2026

**-నాలుగో రోజు 91.75 శాతం హాజరు-400 మందికి 367 మంది అభ్యర్థుల హాజరు**

తిరుపతి విద్య, ఆగస్టు 8 ప్రభాతవార్త: ఏపీ టెట్-2026 పరీక్షలు తిరుపతి జిల్లాలో శనివారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల నాలుగో రోజు జిల్లాకు చెందిన అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు హాజరై పరీక్షలు రాశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసి పర్యవేక్షణ చేపట్టారు.నాలుగో రోజు పరీక్షలకు మొత్తం 400 మంది అభ్యర్థులకు అవకాశం కల్పించగా, 367 మంది హాజరయ్యారు. 33 మంది గైర్హాజరయ్యారు. దీంతో మొత్తం 91.75 శాతం హాజరు నమోదైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ పరీక్షల నిర్వహణను పర్యవేక్షి ంచారని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.నిబంధనలకు అనుగుణంగా పరీక్షలను సజావుగా నిర్వహించినట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ వెల్లడించారు.

## కన్నుల పండువగా...కార్తీకేయుని కళ్యాణోత్సవం

**పులకించిన భక్త జనం**





వైభవంగా కార్తికేయుని కళ్యాణం



శ్రీకాళహస్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధ ఆలయమైన విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీవల్లిదేవసేన సమేత కుమారస్వామి వారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం రాత్రి కార్తికేయుని కళ్యాణోత్సవానికి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళ్యాణోత్సవం ప్రాంగణాన్ని చక్కగా తీర్చి దిద్దారు. పెండ్లి మండపం నుంచి కుమారస్వామి కొండ వరకు రోడ్డుకు ఇరువైపు మామిడి తోరణాలు, అరటి చెట్లతో అలంకరించి కళ్యాణ శోభను తీర్చి దిద్దారు. ఆలయంలోని అలంకార మండపం వద్ద వల్లిదేవసేన సమేత కుమారస్వామిని చక్కగా అలంకరించారు. తేరువీధిలోని వాహనాల మండపం వద్ద స్వామి వారిని అంబారిపై ప్రతిష్ఠించి ఊరేగింపు ప్రారంభించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, సభ్యుడు వాకర్ల గుర్రప్పశెట్టి స్వామి అమ్మవార్లకు హారతులిచ్చి ఉత్సవానికి సాగనంపారు. స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సందర్భంగా వల్లిదేవ సమేత సుబ్రమణ్యస్వామిని వాహనాల మండపం వద్దకు తెచ్చి అంబారి వాహనంపై ప్రతిష్ఠించారు. ఉత్సవంతో పాటు ధర్మకర్తల మండలి సభ్యుడు వాకర్ల గుర్రప్పశెట్టి, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ ఆలయ సిబ్బంది, వెంట రాగా గ్రామోత్సవం సాగింది.

**కుమారస్వామి కొండ వద్ద కళ్యాణ వేదికగా :** బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకుని ముందు భక్తులు హారతులిస్తుండగా వధూవరులుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చి విజ్ఞానగిరి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన పందిరిలో ప్రతిష్ఠించారు. సర్వాలంకార భూషితుడైన సుబ్రమణ్యస్వామిని వరుడుగా, సర్వాంగ సుందరంగా అలంకరించారు. వధువుగా శ్రీవల్లీదేవసేనను అత్యంత సుందరంగా అలంకరించి మండపంలోకి చేర్చారు. పంచ భూతాల సాక్షిగా సకల దేవతల సమక్షంలో వేదపండితులు వేదమంత్రాలు చదువుతుండగా స్వామి వారు అమ్మవార్లకు మాంగళ్యధారణ చేశారు. తరువాత నవవధువులపై తలంబ్రాలు కురిపించారు. ఈవైభవాన్ని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి బి.కె.వెంకటేశులు, చిన్న ఆలయాల ఇన్‌ఛార్జ్ ఏఈవో హేమమాలిని,గుమాస్తా లక్ష్మయ్య టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్ ఇతర ఆలయాధికారులు హాజరుకాగా శాస్త్రోక్తంగా స్థానిక ఆచారాల మేరకు కళ్యాణోత్సవంను నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ నెమక్కూరు బుజ్జి సభ్యులు, బాలు డిల్లిబాబు, సి.రాము,కె.రాకేష్, వి.సిద్దులయ్య, వి.మునీంద్ర, యు.రజనీకాంత్, కె.సతీష్, జి.రమేష్‌బాబు, టి.భారతి,డి కుమారి, ఏ. సుమతి, భరత్‌కుమార్ ఆలయాధికారులతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## వసతి దీవెన బకాయిలు చెల్లించాలి!-దీక్షల్లో బియ్యపుమ ధుసూధనరెడ్డి



శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యార్థులకు చెల్లించాల్సిన పీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను, వసతిదీవెన బకాయిలను చెల్లించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని మాజీ శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి డిమాండ్ చేసారు. శనివారం రిలేదీక్షలకు ముఖ్యఅతిధిగా హాజరైన ఆయనకు మైనారిటి నాయకుడు పఠాన్ ఫరీద్ సారధ్యంలో ఘనస్వాగతం పలికారు. దుశ్శాలువతతో సత్కరించారు.ఈ సందర్భంగా దీక్షలను ప్రారంభించిన ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం,మాజీ ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపిన కూటమి ప్రభుత్వం అధికారం చేజిక్కించుకున్న తరువాత సాకులు చెప్పటం గమనిస్తే వారి తీరు ఏమిటో ప్రజలు గమనించాలన్నారు. స్పోర్ట్స్ కోటా ముసుగులో తెలుగుదేశం తమ్ముళ్ళకు ఉద్యోగాలు కట్టబెట్టిన అంశంపై విచారణ జరపాలని విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. రిలేనిరాహారదీక్షలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి మాట్లాడుతూ డియస్‌సి నియామకాల్లో ఛాంపియన్స్ పేరుతో ఇంటర్ కూడా పాస్ అవ్వని తెలుగు తమ్ముళ్ళకు ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు అప్పగించారన్నారు. అర్హత ఉన్నవారికి ఉద్యోగాలివ్వాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అన్నారు. నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఏమైందని గురుమూర్తి ప్రశ్నించారు. ఈ ఆందోళ కార్యక్రమాల్లో వారితో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు ఎంపిపి ఉన్నం నిర్మలమ్మ, జడ్‌పిటిసి సంధ్య, రత్నం రెడ్డి, శ్రీకాళహస్తి మండల పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి,ఇతర నాయకులు గంగారి రమేష్, అత్తూరు హరిప్రసాద్‌రెడ్డి, పగడాలరాజు,షేక్ సిరాజ్‌బాషా, ప్రభాకర్, గున్నేరి కిషోర్‌రెడ్డి, రమణయ్య యాదవ్, కొవి చంద్రయ్యనాయుడు, కొత్తపాటి శ్రీనివాసులురెడ్డి,గోరా, బంగారు దిలీప్,సూరసురేష్, వెంకటేశ్వరులు నాయుడు, మునికృష్ణారెడ్డి, చింతా రాజేంద్ర,పసల కృష్ణయ్య, ఖాదిర్, షబ్బీర్, అస్సన్, నాగరాజురెడ్డి మున్నా రాయల్, బుల్లెట్‌శ్యాం రాయల్,ప్రకాశం పంతులు, ఉత్తరాజి శరవణ కుమార్,కంతా ఉదయ్‌కుమార్, పసల సుమతి,సునీత సింగ్, సాగిరాబీ,షర్మిలా తాగూరు చెంచయ్య నాయుడు, ఆర్కాటు ముత్త తదితరులు పాల్గొన్నారు.

## తొండమాన్‌పురంలో కళ్యాణోత్సవం భక్తుల సంబరం



శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. ఎటు చూసినా మామిడి తోరణాలు, అరటి చెట్లతో శోభాయమానంగా తీర్చి దిద్దారు. కళ్యాణ వేదికను ఏర్పాటు చేసారు. హోమాలు నిర్వహించారు. హిందూ సంప్రదాయాన్ని కళ్ళకు కట్టినట్లు తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను వధూవరులుగా ముస్తాబు చేసారు. మొదటస్వామి వారిని తరువాత ఉత్సవర్లను కళ్యాణ వేదిక వద్దకు చేర్చారు. ఇక్కడ స్థానిక సంప్రదాయం ప్రకారం కళ్యాణోత్సవం ఏర్పాటు చేసారు. ప్రధానార్చకులు రమణ దీక్షితులు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు మాధవస్వామి, బాబుస్వామి, జయస్వామి, గోపిస్వామిలు వేదమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా కళ్యాణోత్సవం జరిపించారు.ఈ కళ్యాణాన్ని చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలి వచ్చారు.ప్రతినెల రెండవ శనివారం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా ఏర్పాటు చేస్తారు.ఈ సందర్భంగా తిరుమల నుంచి ప్రసాదాలు అందించారు.చక్కటి ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు దాతలు భోజన ఏర్పాటు చేసారు.ఉత్సవాలకు వచ్చిన భక్తులకు సదుపాయాలను టెంపుల్‌ఇన్స్పెక్టర్ సుధీర్ పర్యవేక్షించారు.

## ఆడికృత్తికలో పోలీసుల సేవలు భేష్!



శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త: కుమారస్వామి కొండ వద్ద జరిగిన ఆడికృత్తిక మహోత్సవాల్లో భాగంగా ఈ ఏడాది రెండు రోజులు కృత్తిక రావటంతో పోలీసులు అందించిన సేవలు భేష్ అని ప్రసంశలందుకున్నారు. మొదట ఒక్క రోజు కోసం బందోబస్తును రూపొందించారు.అయితే రెండు రోజులు బందోబస్తు అందించక తప్పలేదు. డివిజన్‌లోని పోలీసులందరిని సుమారు 350 మందిని విధులకు నియమించారు. ముఖ్యంగా పెండ్లిమండపం,కొత్తపేట సర్కిల్,ఆర్‌టిసి సర్కిల్,వీఎంసి సర్కిల్ వద్ద బారికేట్లు ఏర్పాటు చేసారు. ద్విచక్రవాహన దారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బందోబస్తును రూపకల్పన చేసారు. ఇక కీలకమైన బేరివారి మండపం, పెద్దమసీదు మలుపు వద్ద ఇద్దరేసి కానిస్టేబుల్స్‌ను నియమించారు. వారు ఎదురుగా వాహనాలను అనుమతించక కట్టడి చేయటంతో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా సాగింది, ఉత్సవాల సందర్భంగా ఎవరైనా సరే ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాల్సిందే అని ఖరాఖండిగా ఆచరించి ప్రజల నుంచి 'శెహభాష్ పోలీస్' అనిపించుకున్నారు.అయితే ట్రాఫిక్ క్రమబద్దీకరణ విషయంలో ఎప్పటి కప్పుడు డివైయస్‌పి నరసింహామూర్తి, వన్‌టౌన్ సిఐ వెంకటేష్,టూటౌన్ సిఐ నాగరాజు, రూరల్ సిఐ ఇబ్రహీంలు,ఎస్‌ఐలు పర్యవేక్షించుకుంటూ ఆపరేట్ చేయటంతో ఉత్సవాల్లో ఎక్కడా ట్రాఫిక్ సమస్య కనబడలేదు.అంతేకాక తిరుపతికి వెళ్ళు భక్తులకు కూడా ఇబ్బంది లేకుండా ఆర్‌టిసి బస్సులను మళ్ళించారు.

## పార్టీ నాయకునికి పరామర్శ



ఏర్పేడు,ఆగస్టు 8 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం ఆమందురులోని తెలుగుదేశం పార్టీ నాయకునికి పితృవియోగం కల్గటంతో ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ రెడ్డివారి గురువారెడ్డి శనివారం పరామర్శించారు. మండలంలో పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ ఎన్నికల సమయంలో జవాబుదారి తనంతో పని చేసే రాచేటి సుబ్రమణ్యం తండ్రి ఆనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని గురువారెడ్డి పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతునికి నివాళుల ర్పించారు. గురువారెడ్డితో పాటు పిఎసిఎస్ అద్యక్షుడు మహేష్‌రెడ్డి, కేకే.రమణ,కెవి రమణ, వెంకటస్వామి, సుబ్బరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటర్లను నమోదు చేయండి... బోగస్‌ను తొలగించండి

**బిజెపి కార్యకర్తలకు శిక్షణ**



శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త: నియోజకవర్గంలో పోలింగ్‌బూత్‌ల సంఖ్య 319 పెరిగిందని నియోజకవర్గంలో బిజెపికి గట్టి పట్టు ఉందని రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సభ్యత్వ నమోదు చేపట్టామని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో బిఎల్ఏ2 బిజెపి కార్యకర్తలకు నూతన ఓటర్ల జాబితాపై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. సర్ కార్యక్రమం రెండవ దశలో శిక్షన ఇస్తూ నియోజకవర్గంలో పెరిగిన పోలింగ్‌బూత్‌ల దృష్ట్యా కార్యకర్తలు జాగ్రత్తగా కొత్త ఓటర్లను నమోదు చేయాలని, అలాగే ఇంకా ఉన్న బోగస్ ఓటర్లను గుర్తించి తొలగించుటకు అధికారులకు సమాచారం అందించాలని కోలా ఆనంద్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిజమైన ఓటర్లను గుర్తించుటకు కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 294 పోలింగ్ కేంద్రాలు ఉండేవని ప్రస్తుతం 25 పోలింగ్ బూత్‌లు పెరిగాయన్నారు. బూత్‌లెవెల్ ఏజెంట్లు ఒక్క సారి ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో కోలా ఆనంద్‌కుమార్‌తో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి వేదం కృష్ణయ్య, భాగితి వెంకటేష్, నరేష్, కుప్పప్రసాద్, ప్రజ్ఞానశ్రీ, రామ్‌ఉమాసింగ్, పొట్ట సుకుమార్ జీవి అమర్‌నాథ్, కన్నా వెంకటేశ్వర్లు, నాగలాపురం గోవర్ధన్ పుణ్యం డిల్లి కుమార్, మద్దు వాసుయాదవ్, పుచ్చకాయల రమేష్‌యాదవ్, ఫ్లెక్సీ కృష్ణారెడ్డి, భరత్‌నాయుడు,నిడిగింటి రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## లోకేష్‌తో చర్చిందే దమ్ముందా : సుబ్బయ్య



శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త: రాష్ట్ర విద్యాశాఖమంత్రి లోకేష్‌తో బహిరంగ చర్చకు గొడ్డల పార్టీ నాయకులు సిద్దమా? అని రాష్ట్ర ఎస్‌సి సెల్ నాయకుడు సుబ్బయ్య ప్రశ్నించారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సుబ్బయ్య కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం నాయకుడు ఎంతో పారదర్శకతతో ఉపాధ్యాయ నియామకాలను నిర్వహించి 16వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగవకాశం కల్పిస్తే వైకాపా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలంటే హంగామా చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని సుబ్బయ్య ధ్వజమెత్తారు. ప్రజలుకూడా వాస్తవాలు తెలుసుకొని గొడ్డల పార్టీ ఆందోళనా కారులకు బుద్ది చెప్పాలన్నారు. తప్పుడు ప్రచారాలకు స్వస్తి చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు.